సాక్షి 24 7
నిర్మల్
గురువారం 4-1-2018



కేంద్రంలో సేవలను పరిశీలిస్తున్న డాక్టర్ సురేశ్

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్సీ, బీసీ కార్పొరేషన్ అధికారులు

భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు.

- వివరాలు లోపలి పేజీల్లో..



నిర్మల్‌లోని ఏరియా ఆస్పత్రి

రక్తశుద్ధి ఇక్కడే..

నిర్మల్: జిల్లాలోని కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు డయాలిసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాకేంద్రంలోని ఏరియాస్పత్రిలో నవంబర్ 4న రాష్ట్ర మంత్రులు లక్ష్మారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించగా, ఈనెల 2న పూర్తి స్థాయి సేవలు ప్రారంభమయ్యాయి. మంగళ, బుధవారాల్లో ఎనిమిది మందికి ఆస్పత్రి వైద్యులు రక్తశుద్ధి చేశారు. ఆరోగ్యశ్రీ లేదా రేషన్ కార్డుతో వస్తే ఉచితంగా రక్తశుద్ధి సేవలందిస్తామని పేర్కొంటున్నారు.

- జిల్లా ఆస్పత్రిలో సేవలు ప్రారంభించిన వైద్యులు
- మంత్రి 'అల్లోల'చొరవతో ఏర్పాటైన సెంటర్
- డి.మెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ..
- ఐదు బెడ్‌లతో కిడ్నీ పేషెంట్లకు సేవలు
- రెండురోజుల్లో ఎనిమిది మందికి రక్తశుద్ధి

కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడితే దాదాపుగా డయాలసిస్ చేయించుకోవాల్సిందే. దీనికి సంబంధించిన ఆస్పత్రులు ఇప్పటిదాకా ఉమ్మడి ఆదిలాబాద్‌లోనే లేవు. ఈ మధ్య నిర్మల్‌లో ఒకటి రెండు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేసినా.. కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు నిజామాబాద్, హైదరాబాద్ నగరాలకు వెళ్తున్నారు. ఇక అక్కడ వేలకు వేలు పెట్టాల్సి వస్తోంది. ఒక్కసారి డయాలసిస్ చేయించుకుంటే రూ.3వేల వరకు ఖర్చవుతోంది. మళ్లీ రానుపోను ప్రయాణ, తిండి ఖర్చులు వేరే. డయాలసిస్ చేయించుకోవడం కంటే రానుపోను ఇబ్బందులే పేషంట్లను - మిగతా 2లో▶

సేంద్రియం బాగు..

- పీకేవీవైతో సేంద్రియ సాగుకు కేంద్రం చేయూత
- జిల్లాలో 15క్లస్టర్లలో కొనసాగుతున్న సాగు
- మరో 10 క్లస్టర్లలో అనుమతి
- రైతులకు అవగాహన కార్యక్రమాలు



సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పసుపు పంటను పరిశీలిస్తున్న ఏవో

నిర్మల్‌టౌన్: రైతులు అధిక దిగుబడి కోసం రసాయనిక ఎరువులు వాడుతుండడంతో ఓ వైపు ఖర్చు పెరుగుతుండడంతో పాటు ఆహారంలో ఎరువుల అవశేషాలు కనిపిస్తున్నాయి. దీనిని నివారించేందుకు కేంద్రప్రభుత్వం పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై)ను ప్రవేశపెట్టింది. గ్రామాల్లో వ్యవసాయదారులకు అవగాహన కల్పించి ముందుకు వచ్చిన వారిని సేందియసాగు వైపునకు అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే 15క్లస్టర్‌లలో సేంద్రియ సాగు చేపట్టారు. అలాగే మరో 10క్లస్టర్‌లలో సాగుకు ప్రభుత్వ అనుమతి లభించింది. 50ఎకరాలను ఒక క్లస్టర్‌గా విభజించి అధికారులు సేంద్రియ సాగును పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో 15 మండలాల్లో 15క్లస్టర్లలో సేంద్రియసాగు చేపట్టారు.

రైతుల ఎంపిక ఇలా..

అధికారులు గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి రైతులను ఎంపిక చేస్తారు. గ్రామసభల్లో - మిగతా 2లో▶

7లో▶ మినీ FOCUS ఉపాధి 'కల్పన'

ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేయాలి - వివరాలు 16లో▶

నిర్మల్ | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా మల్లికార్జున్



సభ్యులను సన్మానిస్తున్న రమాదేవి

నిర్మల్‌రూరల్: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ కె.మల్లికార్జున్‌రెడ్డిని నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామ రాజేశ్వర్‌రెడ్డిని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. వారిద్దరిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధిఖ/ కృషి చేయాలని సూచించారు. రాబోయే 2019 ఎన్నికల్లో జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. ఇప్పటికే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీపై నమ్మకం ఉంచి ఎంతో ఆదరణ పెరుగుతోందన్నారు. నాయకులు రావుల రాంనాథ్, నాయుడి మురళి, శ్రావణ్‌రెడ్డి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సబ్ జూనియర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్

నిర్మల్‌రూరల్: ఆదిలాబాద్‌లో గురువారం సబ్ జూనియర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్ నిర్వంచనున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే ఈ మీట్‌కు అండర్–10, 12, 14 ఏళ్లలోపు, 10 ఏళ్లు లోపు విద్యార్థులకు 60, 200, 600 మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, 12 ఏళ్ల లోపు వారికి 80, 300, 600 మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, 14ఏళ్ల లోపు వారికి 100, 200, 400, 800 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, జిల్లాస్థాయి సెలక్షన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారు ఈనెల 7,8,9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఆధార్, బోనాఫైడ్ సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు. మిగతా వివరాలకు 9492136510 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు దస్తురాబాద్‌లో 'ఫోర్ కే రన్'

దస్తురాబాద్(కడెం): గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో దస్తురాబాద్‌లో 4కే రన్‌ను నిర్వహించనున్నట్లు ఎస్సై శ్రీనివాస్, గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 4న ఉదయం 7గంటలకు మండల కేంద్రంలోని గ్రంథాలయం నుంచి ప్రారంభమై మారుమూల గొండుగూడ వరకు ఈ 4కే రన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రంథాలయం ప్రారంభం, గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ వారిలో నూతనోత్సాహం నింపడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. ముఖ్య అతిథిగా టాలీవుడ్ హీరో ప్రిన్స్, ఎవరెస్ట్‌ను అధిరోహించిన మాలవత్ పూర్ణ, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ విష్ణు ఎస్ వారియర్, ఆర్డీవో ప్రసూనాంబ, డీఈవో ప్రణీత, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ తదితరుతు హాజరుకానున్నట్లు తెలిపారు.

రక్తశుద్ధి ఇక్కడే..

▶మొదటిపేజీ తరువాయి

అవస్థలకు గురిచేసేవి. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని సర్కారు దవాఖానాలో సేవలు ప్రారంభంతో బాధితుల కష్టం సగానిపైగా తగ్గినటే.

జిల్లాకేంద్రంలోనే ముందుగా..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా 39 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటును చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్‌లోని ఏరియా ఆస్పత్రి, ఆదిలాబాద్‌లోని రిమ్స్, మంచిర్యాల ఏరియా ఆస్పత్రి, ఉట్నూర్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లకు డయాలసిస్ కేంద్రాలు మంజూరయ్యాయి. వీటిని నిమ్స్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగం పర్యవేక్షిస్తోంది. ఇక పనులు, కేంద్రం నిర్వహణను పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంలో జర్మనీకి చెందిన డి.మెడ్ హెల్త్‌కేర్ గ్రూప్ చేపడుతోంది. ప్రస్తుతం ఆదిలాబాద్ రిమ్స్, ఉట్నూర్ సీహెచ్‌సీలో ఇంకా పనులు కొనసాగుతుండగా.. నిర్మల్‌లో మాత్రం స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చొరవతో ముందుగానే సేవలు ప్రారంభమయ్యాయి.

నిమ్స్ పర్యవేక్షణలో..

జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రి మొదటి అంతస్తులో రక్తనిధి కేంద్రం పక్కనే డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో ఐదు యంత్రాలు, ఐదు మంచాలను ఏర్పాటు చేశారు. శిక్షణ పొందిన సీనియర్, జూనియర్ టెక్నీషియన్‌లు, స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నారు. ఒక పేషెంట్‌కు ఒకేసారి పరికరాల(ఫిల్టర్ల)ను ఉపయోగిస్తున్నారు. ఉపయోగించిన తర్వాత వాటిని డిస్పోస్ చేస్తున్నారు. రెండురోజుల్లో ఎనిమిదిమంది పేషెంట్లకు రక్తశుద్ధి చేశారు. ఉమ్మడి జిల్లాలోని డయాలసిస్ కేంద్రాలు పూర్తిగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. అక్కడి నుంచే నెఫ్రాలజిస్ట్ డాక్టర్ గంగాధర్ రిపోర్టులను పరిశీలిస్తున్నారు. ఆయనకు అసిస్టెంట్లు మరో ఇద్దరు వైద్యులున్నారు. పేషెంట్ పరిస్థితిని బట్టి నెఫ్రాలజిస్ట్ నిర్మల్‌కూ వస్తుంటారు. ఇక ఆస్పత్రి నుంచీ డ్యూటీ వైద్యుడు, ఒక ఫిజిషియన్ ఈ కేంద్రానికి సేవలందిస్తారు.

పూర్తిగా ఉచిత సేవలు..

జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ప్రారంభమైన డయాలసిస్ కేంద్రంలో పేషెంట్లకు 24గంటల పాటు సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తారు. ఇందుకు కావల్సిందల్లా పేషెంట్‌కు ఆరోగ్యశ్రీ లేదా రేషన్‌కార్డు ఉండాలి. వీటిని వెంట తీసుకుని వస్తే కేంద్రం సిబ్బంది రక్తశుద్ధి చేస్తారు. ఒక్కో పేషెంట్‌కు 4గంటల పాటు రక్తశుద్ధి జరుగుతుంది. 24గంటల పాటూ కేంద్రంలో సేవలు అందుబాటులో ఉంటాయని వైద్యాధికారులు పేర్కొన్నారు. ఇక ఒక్కో పేషెంట్‌కు రూ.1400 చొప్పున ప్రభుత్వం నిర్వహణ సంస్థ డి.మెడ్‌కు చెల్లిస్తుంది. ఇదే డయాలసిస్ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకుంటే రూ.2 వేలకు పైనే ఖర్చువుతుందని వైద్యాధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సేవలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చొరవతో కేంద్రం ఏర్పాటు కావడంతో పాటు తక్కువకాలంలో అందుబాటులోకి వచ్చింది. పూర్తిగా ఉచితంగా అందించే డయాలసిస్ సేవలను జిల్లాలోని కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలి. **– డాక్టర్ బోర్కర్ సురేశ్, జిల్లా ఆస్పత్రుల పర్యవేక్షకుడు**

సేంద్రియం బాగు..

▶మొదటిపేజీ తరువాయి

సేంద్రియసాగుపై ఆసక్తి ఉన్న రైతులను అధికారులు గుర్తించి ఎంపిక చేస్తారు. క్లస్టర్‌లో 50 ఎకరాల పరిమితి ఉన్నందున దానికి తగిన విధంగా అర హెక్టారు నుంచి హెక్టారు వరకు రైతుల సంఖ్యను బట్టి వారికి సేంద్రియ సాగు చేపట్టే అవకాశం కల్పిస్తారు. దీంతోపాటు వీరిని సేంద్రియసాగు చేస్తున్న వారి వ్యవసాయ క్షేత్రాలకు క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లి సాగుపై పూర్తి అవగాహన కల్పిస్తారు. రైతులకు కావాల్సిన జీవన ఎరువులు, విత్తనశుద్ధి ఎరువులు, డ్రమ్స్, సేంద్రియ ఎరువుల సాగుపై అవగాహన కలిగేలా పుస్తకాలను అధికారులు పంపిణీ చేసారు. జిల్లావ్యాప్తంగా 15క్లస్టర్లలో 750 ఎకరాల్లో 476 మంది రైతులు సేంద్రియ సాగు చేస్తున్నారు. ఈ సాగును ప్రత్యేకంగా డీఏవో, ఏడీఏ, ఏవోలు పర్యవేక్షిస్తారు.

ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికే..

అధిక దిగుబడి కోసం రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీంతో ఆహారంలో రసాయనిక ఎరువుల అవశేషాలు కనిపిస్తున్నట్లు పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి. వీటిని తీసుకోవడంతో ప్రజలు తాత్కాలికంగా కాకున్నా దీర్ఘకాలికంగా వ్యాధుల బారిన పడుతున్నారు. సాధారణంగా అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఎక్కువగా ఎరువులు, క్రిమిసంహారకాలకు అవసరమవుతాయి. సేంద్రియసాగులో వీటని పూర్తిస్థాయిలో తగ్గించి రైతులు సాగు చేస్తారు. ఈ సాగులో దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఎలాంటి క్రిమిసంహారక మందులు, ఎరువుల అవసరం ఉండదు. దిగుబడి తక్కువగా వస్తుందనే కారణంతో ఎక్కువమంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేయడానికి ముందుకురావడం లేదని అధికారులు అంటున్నారు. సేంద్రియసాగువైపు రైతులను మళ్లించేందుకు ప్రత్యేకంగా మడిగెలను కేటాయించి బహిరంగంగా మార్కెట్లో అమ్ముకునేందుకు అవకాశం కల్పించేందుకు కసరత్తు చేస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు.

కలిసి'సాగు'తూ..

క్లస్టర్‌లోని రైతులంతా కలిసే సాగు చేస్తున్నారు. క్లస్టర్‌కు 50ఎకరాల చొప్పున అధికారులు కేటాయించారు. వీరందరికీ అధికారులు సేంద్రియసాగుపై అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ ఇస్తారు. అలాగే సేంద్రియ సాగులో ఉన్న రైతుల పొలాలకు తీసుకెళ్లి వారికి ప్రత్యక్షంగా అవగాహన కలిగిస్తున్నారు. సాగుకు అవసరమయ్యే పంచగవ్య, జీవామృతం, కషాయాలు, కంపోస్టు తయారీపై వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. క్లస్టర్‌లోని రైతులకు అందుబాటులో ఉండేవిధంగా లీడ్ రిసోర్స్ పర్సన్‌ను ఆయా రైతుల నుంచే ఎంపిక చేస్తారు. సాగుకు అవసరమైన స్ప్రే, రోటావేటర్, హార్వెస్టర్, కల్టీవేటర్ పనులకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. సేంద్రియసాగులో ఎక్కువగా వరి, కూరగాయలను సాగుచేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు.

సద్వినియోగం చేసుకుంటే మేలు..

రైతులను సేంద్రియ వ్యవసాయం వైపునకు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పరంపరాగత్ కృషి వికాస్ యోజనను ప్రవేశపెట్టింది. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సేంద్రియవ్యవసాయం చేయడంతో కొంచెం దిగుబడి తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. జిల్లాలో ప్రస్తుతం 15క్లస్టర్లలో సేంద్రియ సాగు జరుగుతోంది. మరో 10క్లస్టర్‌లలో సాగు చేసేందుకు అనుమతులు వచ్చాయి.

– ప్రవీణ్, నిర్మల్ అర్బన్ ఏవో

హరిహరక్షేత్రం ఆలయ హుండీ లెక్కింపు



హుండీ డబ్బులు లెక్కిస్తున్న ఆలయ నిర్వాహకులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని హరిహరక్షేత్రం మల్లన్నగుట్ట ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. ఆలయ గురుస్వామి చెనిగారపు చిన్నయ్య, ఆలయ కోశాధికారి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా, రూ.1,37,812 ఆదాయం వచ్చింది. గురుస్వాములు మురళీ, సతీశ్‌రెడ్డి, రాము, పురుషోత్తం, రాకేశ్, ప్రదీప్ ఉన్నారు. జిల్లాకేంద్రంలోని హరిహరక్షేత్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అర్చకులు హారతి, అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేశారు.

పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బృందం

భైంసా(బాసర): మండలంలోని కిర్గుల్ (బి) ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు ఆకస్మికంగా పరిశీలించారు. పాఠ్యాంశాల బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరు, వారి సమయపాలన గురించి ఆరాతీశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. పరిశీలన బృందంలో శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు. వీరి వెంట ప్రధానోధ్యాయుడు కొక్కుల గంగాధర్, ఉపాధ్యాయులు కోటేశ్, గంగాధర్, సౌజన్య తదితరులున్నారు.



విద్యార్థులను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

నేడు ఎస్టీయూలో పలువురి చేరిక

నిర్మల్‌రూరల్: పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘానికి చెందిన పలువురుఉపాధ్యాయులు బుధవారం ఎస్టీయూలో చేరనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ తెలిపారు. నిర్మల్‌రూరల్ మండలంలోని అనంతపేట్, భాగ్యనగర్, న్యూపోచంపాడ్, రత్నాపూర్‌కాండ్లీ తదితర పాఠశాలలను బుధవారం సందర్శించి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీయూ 70 ఏళ్లుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందన్నారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్ సాధనలో భాష పండితుల పోస్టు అప్‌గ్రేడ్ విషయంలో తమ సంఘం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. వివిధ మండలాలకు చెందిన పీఆర్‌టీయూ నాయకులు నారాయణ, షబీర్ అలీ, గంగాధర్ తదితరులు తమ సంఘంలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ మహేశ్వర్‌రెడ్డి, భూమన్నయాదవ్, ఆహ్మద్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

ఎదిగిన కొడుకు మంచానికే పరిమితమై..!

వారిదో నిరుపేద కుంటుంబం.. ఇంట్లోని ఇద్దరూ కూలీ పని చేస్తూ పిల్లలను కంటికి రెప్పాలా కాపాడుకుంటూ వచ్చారు. ఊహించని విధంగా చిన్నవయస్సులోనే కన్న కొడుకు రెండు కిడ్నీలు చెడి పోయాయని తెలిసిన ఆ తల్లిదండ్రులు గుండెపగిలేలా విలపిస్తున్నారు. రెండు కిడ్నీలు పాడవడంతో మంచానికే పరిమతమయ్యాడా యువకుడు. దాతలు ఆపన్న హస్తం అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

పాడైపోయిన యువకుడి రెండు కిడ్నీలు
ఆపరేషన్‌కు రూ.8లక్షలపైనే..
ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు



కిడ్నీలు పాడైపోయిన రఘుచందర్‌తో తల్లిదండ్రులు

జైపూర్(చెన్నూర్): కోటపల్లి మండలం శంకరాపూర్ గ్రామానికి చెందిన ఆసంపల్లి రాజక్క–రాజయ్య దంపతులకు ఇద్దరు సంతానం. కొడుకు రఘుచందర్, కూతురు సింధూజ. ఉపాధి నిమిత్తం రాజక్క, రాజయ్య దంపతులు జైపూర్‌కు వలస వచ్చారు. ఇక్కడే భార్యభర్తలు ఇద్దరూ కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రఘుచందర్ ఇంటర్ పూర్తి చేయగా సింధూజ పదో తరగతి చదువుతోంది. గత ఏడాది జూన్‌లో రఘుచందర్ అనారోగ్యానికి గురికాగా తల్లిదండ్రులు వైద్యం కోసం ఆస్పత్రికి తీసుకెళ్లారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మూడు నెలల నుంచి వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో కరీంగనర్, హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు వైద్యులు. రఘుచందర్ రెండు కిడ్నీలు పని పాడైపోయాయని వైద్యులు తెలుపడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. చేతికందిన కొడుకు కళ్ల ఎదుటే మంచానికి పరిమితమై ఉండడంతో కొడుకును ఎలాగైనా కాపాడుకోవాలని ఆ తల్లిదండ్రులు రూ.1లక్ష 50 వేలు అప్పు చేసి వైద్యం అందించారు. రెండు కిడ్నీలు పాడైపోవడం, మూత్రవ్యవస్థ పనిచేయక పోవడంతో రఘుచందర్ శరీరం మొత్తం వాపు వచ్చింది. ప్రతి పదిహేనురోజులకోసారి డయాలసిస్ చేసి శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేసి మళ్లీ రక్తాన్ని ఎక్కిస్తున్నారు. కిడ్నీలు మార్చడానికి సుమారు రూ.8 లక్షలకుపైనే ఆపరేషన్‌కు ఖర్చు అవుతుందని అది కూడా ఎవరైనా కిడ్నీలు దానం చేస్తే ఆపరేషన్ చేస్తామని వైద్యులు తెలిపారు. చేతిలో డబ్బుల్లేక ఆపరేషన్ చేయించలేకపోతున్నామని దాతలు సహాయం అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. సహాయం అందించేందుకు 9963139051, 9704606452 నెంబర్లలో సంప్రదించగలరు.

దీనగాథకు చలించిన హృదయాలు

- సాక్షి కథనానికి స్పందించిన కలెక్టర్ డి.దివ్య
- అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న ఐసీపీఎస్, ఐసీడీఎస్

సాక్షి ఎఫెక్ట్..

బజార్‌హత్నూర్(బోథ్): గత నెల 31న ‘సాక్షి’ జిల్లా పేజీలో ప్రచురితమైన ‘లేత హృదయాలు.. మాననిగాయాలు’ కథనానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ డి.దివ్య స్పందించారు. సమగ్ర పిల్లల సంరక్షణ సేవ సంస్థ జిల్లా అధికారి రాజేద్రప్రసాద్, ఐసీడీఎస్ అధికారులను వెంటనే భూతాయితాండ గ్రామానికి వెళ్లాలని కలెక్టర్ ఆదేశించడంతో బుధవారం అధికారులు భూతాయి తాండ గ్రామానికి చేరుకున్నారు. వాగ్మరే ప్రియాంక, దళిత్‌కుమార్, వైభవ్‌ను ఆదిలాబాద్‌లోని బాల సదన్‌కు తీసుకెళ్లారు. ముందుగా అధికారులు గ్రామస్తులతో, అనాథపిల్లలతో మాట్లాడారు. వారి అభిప్రాయం తెలుసుకుని జిల్లా కేంద్రంలోని చైల్డ్ హోం(బాలసదనం)లో ఉండడానికి ఒప్పుకోవడంతో ఐసీపీఎస్ జిల్లా అధికారి రాజేంద్రప్రసాద్ తమ కారులో ముగ్గురు పిల్లలను ఆదిలాబాద్ చైల్డ్ హోంకు తీసుకవెళ్లారు. అనాథ పిల్లల దీనగాథను ప్రచురించిన ‘సాక్షి’ని పలువురు అభినందించారు. ఇందులో బోథ్ సీఐ జయరాం, సర్పంచ్ వాగ్మరే రాజు, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చౌహాన్ శీతల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయ, ఐసీపీఎస్ సోషల్‌వర్కర్ వీణ, ఉపాధ్యాయులు రమేశ్, పరమేశ్వర్, అంగన్‌వాడీ కార్యకర్త సింధు పాల్గొన్నారు.



అనాథ పిల్లలతో ఐసీపీఎస్ అధికారి రాజేంద్రప్రసాద్

గుట్కా తరలిస్తుండగా పట్టివేత

- ముగ్గురిపై కేసు నమోదు
- రూ.లక్ష విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



నస్పూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై మోటార్ సైకిళ్లపై తరలిస్తున్న రూ.లక్ష విలువైన గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు జైపూర్ ఏసీపీ సీతా రాములు తెలిపారు. బుధవారం సాయంత్రం శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనాలు తనిఖీ చేస్తుండగా మంచిర్యాల వైపు నుంచి శ్రీరాంపూర్‌కు రెండు మోటార్ సైకిళ్లపై సంచులు తీసుకువస్తున్న వారిని తనిఖీ చేయగా వారి వద్ద అంబార్, గుట్కా ప్యాకెట్లు లభించాయి. వీటిని సరఫరా చేస్తున్న మంచిర్యాల గౌతమినగర్‌కు చెందిన వినిశెట్టి వెంకటేశ్, రాళ్లపేటకు చెందిన షేక్ అహ్మద్, ఎం.ఎ.జావిద్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.లక్ష విలువైన గుట్కా ప్యాకెట్లతో పాటు రెండు మోటార్ సెకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపా రు. నిషేధిత అంబార్, గుట్కా ప్యాకె ట్లు తరలించినా, అమ్మిన వారిపై చట్ట పరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుట్కా తరలిస్తున్న వారిని పట్టుకున్న ఎస్సై రవిప్రసాద్‌ను, స్టేషన్ సిబ్బందిని ఏసీపీ సీతారాములు, సీఐ నారాయణ నాయక్ అభినందించారు.

వేటగాడి అరెస్ట్



వేటగాడి అరెస్టు చూపుతున్న అటవీ సిబ్బంది

నెన్నెల(బెల్లంపల్లి): నెన్నెల మండలం బొప్పారం శివారు అటవీప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణులను వేటాడుతున్న బెల్లంపల్లి మండలం దుగినేపల్లికి చెందిన చల్లూరి నానయ్యను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కుశ్నపల్లి రేంజర్ అప్పలకొండ తెలిపారు. నానయ్యతో పాటు దుగుట రవి, కుమ్మరి కల్యాణ్ విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణుల వేట కొనసాగిస్తున్నారని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు దాడులు నిర్వహించి నానయ్యను పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న బైండింగ్ వైర్ బెండల్‌ను స్వాధీనం చేసుకున్నారు. గమనించిన రవి, కల్యాణ్ పరారయ్యారు. త్వరలోనే వారిద్దరిని పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. దాడుల్లో డెప్యూటీ రేంజర్ రమాదేవి, బీట్ ఆఫీసర్ రమేశ్, స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- భర్త, కూతురుకు తీవ్రగాయాలు
- ఆటోపైకి దూసుకువచ్చిన బైక్



అనిత మృతదేహంపై కూతురు సరిత, పక్కన భర్త

కాసిపేట(బెల్లంపల్లి): కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాష్ట్రీయ రహదారిపై సుబ్బారావుపల్లి స్టేజీ వద్ద ఆటోను మోటర్‌సైకిల్ ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న గోమాస అనిత(28) మృతి చెందింది. భర్త దేవాజీతో పాటు కూతురు సరితకు తీవ్రగాయాలయ్యాయి. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన గోమాస దేవాజీ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తొమ్మిదేళ్లక్రితం గద్వాల్ జిల్లా బూత్కూర్ గ్రామానికి చెందిన అనితను ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. బుధవారం దేవాజీ భార్యను మూడేళ్ల కూతురు సరితతో కలిసి మంచిర్యాలలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో దేవాజీ ఆటో నడుపుతుండగా అనిత కూతురుతో పాటు వెనక కూర్చోంది. రహదారిపై సబ్బారావుపల్లి సమీపంలోకి చేరగానే వెనకల నుంచి అతివేగంతో వస్తున్న మోటర్‌సైకిల్ ఆటోను ఢీకొట్టి ఆటోలోకి చొచ్చుకువెళ్లింది. దీంతో పైకి బైక్ దూసుకుపోవడంతో అనిత కిందపడి తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందింది. ఆమెపై పడిన కూతురు సరిత, దేవాజీకి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. బైక్‌పై ఉన్న రియాజ్‌కు సైతం గాయాలయ్యాయి. ఒకపక్క భార్య మృతిచెందిగా కూతురుకు తీవ్రగాయాలు కావడం, సంఘటన స్థలం నుంచి భర్త రోదిస్తు బంధువులకు సమాచారం ఇవ్వడం అందరిని కలిచి వేసింది. కాగా వీరికి ముగ్గురు కూతుళ్లు కాగా అందరు చిన్నపిల్లలు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీశ్ పేర్కొన్నారు. మతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బెల్లంపల్లి ఆస్పత్రికి తరలించారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

తలమడుగు(బోథ్): భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన చిన్న పొచ్చన్న(35) కుటుంబ కలహాలతో బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చిన్న పొచ్చన్న భార్య లలితతో ఇంట్లో గొడవ పడ్డాడు. గతేడాది కూతురి వివాహానికి అప్పు చేయగా, అప్పుల విషయమై ఇంట్లో భార్య, భర్తలకు మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మనస్థాపం చెంది మంగళవారం రాత్రి పురుగుల మందు సేవించాడు. కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లేశ్ తెలిపారు.

మత్తులో లారీ నడిపిన డ్రైవర్‌కు ఐదు రోజుల జైలు

కాగజ్‌నగర్(సిర్పూర్): ఫుల్లుగా మద్యం తాగి లారీ నడిపిన డ్రైవర్‌కు ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ బుధవారం సిర్పూర్ (టి) కోర్టు న్యాయమూర్తి రామరావు తీర్పు వెలువరించినట్లు పట్టణ సీఐ ఆరె వెంటేశ్వర్ తెలిపారు. డిసెంబర్ 17న పట్టణంలోని లారీ చౌరస్తాలో పట్టణ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన అంబిలపు రాజేశ్(45) ఎక్కువ మోతాదులో మద్యం సేవించి లారీ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు రాజేశ్‌కు ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ బుధవారం కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు.

మహిళను వేధించిన కేసులో రూ.5వేలు జరిమానా

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మహిళను అవమానపర్చిన కేసులో హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామానికి చెందిన వైద్య తిరుపతికి ఐదు వేలు జరిమానా విధిస్తూ లక్సెట్టిపేట ఫాస్ట్ ట్రాక్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మహ్మద్ నిజాముద్దీన్ బుధవారం తీర్పునిచ్చారు. 2013 డిసెంబర్ 3న పడ్తనపల్లి గ్రామానికి చెందిన అంకం అమ్మాయి అనే మహిళను దూషించడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు బాధితురాలు, ఆమె కుటుంబీకుల ఫిర్యాదు మేరకు హాజీపూర్‌లో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు. కోర్టులో పీపీ కిరణ్‌కుమార్ సాక్షులను ప్రవేశపెట్టగా రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి రూ. 5 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. రూ.5వేల జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

గురువారం జనవరి | 4 | 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం
ఆదిలాబాద్ వాతావరణం
గరిష్ఠం కనిష్టం
29.4/07.0° 31.8/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 10 ఖాళీ
రూ.50 గదులు – 25 ఖాళీ
రూ.100 గదులు – 55 ఖాళీ
రూ.500 గదులు – 10 ఖాళీ

సేవలు

సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ
వసంతోత్సవం – 150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు ..దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు 08752–255503
ఈవో కార్యాలయం 255550
కార్యనిర్వహణాధికారి 255903
రైల్వేస్టేషన్ 255504
పోలీస్ స్టేషన్ 255120
వైశ్యసత్రం 255521
బ్రాహ్మణ సత్రం 255522





Padi-Panta

మూగజీవాలపై రసాయనాల ప్రభావం

- పత్తి చేలలో మూగజీవాలను మేపవద్దు
- తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చెన్నూర్‌రూరల్: రైతులు అధిక లాభాలను ఆశించి సాగు చేస్తున్న వాణిజ్య పంటలు, ఇతర పంటలకు ఆశించిన చీడ, పీడల నివారణకు ఎక్కువగా క్రిమి సంహారక మందులు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూగజీవాలు చేలల్లో మేస్తే మత్యువాత పడే అవకాశాలు ఉన్నాయి. విష ప్రభావం ఉన్న వాటిని తింటే మూగజీవాలు పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయని కత్తెరసాల పశువైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఖరీఫ్ పంటల సాగు పూర్తవగానే పత్తి కర్రలకు ఉన్న ఆకులను, ఇతర పంటలను మూగజీవాలు తింటుంటాయి. దీంతో వాటికి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి.

విష ప్రభావం ఇలా..

జీవం బలహీన పడడం, మేత మేయక పోవడం, పొట్ట ఉబ్బడం, జీర్ణ వ్యవస్థ పనితీరు మందగించడం, నల్లటి విరేచనాలు, నోటి వెంట చొంగ, సొల్లు కారడం, మూత్రంలో రక్తం రావడం, దగ్గు, దమ్ము, ముక్కు వెంట చీమిడి కారడంతో పాటు కాళ్లు వణకడం కొట్టు కోవడం చేస్తుంటాయి. ఇలా అయిన తర్వాత 5–6 రోజుల వ్యవధితో మూగజీవాలు మరణించే అవకాశముంది.

నివారణ చర్యలు..

విష ప్రభావానికి గురైన మేకలను, గొర్రెలను సరైన సమయంలో పశు వైద్యుడి దగ్గరకు తీసుకు వెళ్లి ప్రథమ చికిత్స చేయించాలి. ముఖ్యంగా ఊపిరితిత్తులు, కాలేయం విష ప్రభావానికి లోనవుతుంది. ఎన్రో ఫ్లాక్సాసిన్ మందును నోటి ద్వారా 2–3 రోజులు అందించాలి. ఇతర విరుగుడు మందులు అట్రోఫిన్ సల్ఫేట్ అందజేయాలి. పత్తి పంటలో పత్తి ఏరడం అయిపోయిన తర్వాత ముఖ్యంగా పశువులను, మేకలు, గొర్రెలు తినకుండా చూడాలి. పురుగుల మందులను పశువులు తిరిగే పాకల్లో ఉంచడం వల్ల కొన్ని సమయాల్లో అవి ఆ మందు తాగినప్పుడు పశు, జీవాల ప్రాణాలకు ప్రమాదాలు ఏర్పడతాయి. పశువులు, జీవాలకు నీరు దొరకని సమయాల్లో పంట పొలాల దగ్గర నీటిని తాగుతుంటాయి. రసాయన ఎరువులు వేసిన తర్వాత ఆ పొలంలోని నీటిని తాగించడం వలన కూడా విష ప్రభావంతో కడుపులో మంట కారణంగా కొన్ని పశువులు గట్టిగా అరుస్తూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో అట్రోఫిన్ సల్ఫేట్, సెలైన్ ద్రావణం రక్తంలోకి ఎక్కించాలి. ఇవి అందుబాటులో లేకపోతే చార్‌కోల్ లేదా కర్రల బొగ్గును మెత్తటి పొడిగా చేసి 2లీటర్ల నీటిలో కలిపి తాగించాలి. లేదా కోడి గుడ్డు తెల్లటి సోననను తాగించాలి. ఇలా చేస్తే విష ప్రభావం సోకిన మూగజీవాలకు కొంత వరకు ప్రమాదం తప్పుతుంది. ఇలాంటి జాగ్రత్తలు పాటించి పశువులను, మూగజీవాలను కాపాడుకోవాలి.



శ్రీనివాస్
పశు వైద్యాధికారి, కత్తెరసాల

పత్తి చేనులో మేస్తున్న మేకలు, గొర్రెలు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

జోరుగా మొక్కజొన్న సాగు

• తక్కువ నీటి వినియోగమే కారణం • 500 ఎకరాల్లో సాగు • ఆశాజనకంగా దిగుబడి

లక్ష్మణచాంద: గత వర్షాకాలంలో కురిసిన అకాల వర్షాలకు వరి పంట తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఆరుతడి పంటలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందంతో ఉన్నారు.యాసంగి పంటగా వేసిన మొక్క జొన్నను, పంటను మండలానికి చెందిన రైతులు సాగు చేస్తున్నారు.

ఆరుతడివైపు మొగ్గు..

మండలంలోని రైతులు వరి పంట అనంతరం రెండవ పంటగా వేసంగిలో మొక్క జొన్న సాగుకు ఎక్కువగా ఆసక్తిని చూపుతున్నారు .దీనికి ఎక్కువగా నీరు అవసరం ఉండకపోవడంతో దీని సాగుకు రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. మండలంలో ఇప్పటికే 500 ఎకరాలలో మొక్కజొన్న సాగవుతుందని మండల ఏవో వీణ తెలిపారు. మండలంలోని చాలా గ్రామాల్లో మొక్కజొన్నను రెండో పంటగా సాగు చేస్తున్నారు.



పొట్టపెల్లిలో సాగవుతున్న మొక్కజొన్న పంట

తక్కువ ఎరువు చాలు..

మిగతా పంటలైన వేరుశనగా ,పెసర ,నువ్వులు వంటి పంటలతో పోల్చుకుంటే మొక్కజొన్నకు నీరు ఎక్కువగా ఇవ్వవలసిన అవసరం ఉండదు.ఆరు తడులుగా నీరును సరపరా చేస్తే సరిపోతుంది. దీంతో వేసవిని దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో అధిక దిగుబడి పొందడానికి రైతులు మొక్కజొన్న సాగుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు.అలాగే రసానిక ఎరువులు కూడా తక్కువగా అవసరం ఉంటుంది. మొక్కజొన్నకు కేవలం రెండు సార్లు యూరియాను సరఫరా చేస్తే సరిపోతుంది. అలాగే రసానిక ఎరువులకు బదులుగా రైతులు పశుల పేడను,వర్మి కాంపోస్టు ఎక్కువగా వాడటం వల్ల యూరియను వాడటం కూడా అవసరం ఉండదని రైతులు పేర్కొంటున్నారు.

తెగులు రాలేదు..



రెండు ఎకరాలలో మొక్క జొన్నను సాగు చేస్తున్నాను. ఎటువంటి తెగులు లేదు. కనుక నాకు ఇప్పటి వరకు చాలా తక్కువ ఖర్చు అయ్యింది. పంట దిగుబడి సమయంకు తనకు ఎకరంకు 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది.

- గంగన్న, రైతు

తక్కువ ఖర్చయింది..



మూడు ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నాను. ఇప్పటి వరకు రూ.10,000 లు ఖర్చు అయ్యింది. ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ధరకూడా క్వింటాలకు రూ.1400పైనే ఉంది. కావున లాభం వచ్చే అవకాశం ఉంది.

- సాయన్న, రైతు

పంట బాగుంది..



మండలంలోని వివిధ గ్రామాల రైతులు యాసంగిలో సాగుచేస్తున్న మొక్కజొన్న పంట చాలా భాగుంది.వర్షాకాలంలో అకాల వర్షంతో వరి పంటను నష్టపోయిన రైతులకు మొక్కజొన్న పంట మంచి లాభాలను తెచ్చిపెడుతుంది.

- సంతోష్ , ఏఈవో

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



కనకాపూర్‌లో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల వద్ద గల పశులకు చికిత్సచేయు పరికరం వద్దనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండి ప్రమాదకరంగా ఉంది. ఏ మాత్రం ఆదమరిస్తే పశులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అధికారులు స్పందించి దానిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫొటో పంపినవారు - నవీన్, కనకాపూర్

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 90102 00538

న్యూస్ బాక్స్

'జిల్లా కేంద్రంలో కార్యాలయాలు నిర్మించాలి'



కరపత్రాలు అందజేస్తున్ననాయకులు

సోన్: జిల్లా కేంద్రంలో సమీకృత కార్యాలయాలను నిర్మించాలని అసెంబ్లీ కన్వీనర్ సామ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌రెడ్డిలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం తరలింపుపై వ్యతిరేకంగా బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమీకృత కార్యాలయాలను జిల్లా కేంద్రంలోనే నిర్మించాలని, లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఇందులో మండల అధ్యక్షుడు నరేస్, హైమద్‌ఖాన్, సతీష్, రాజేందర్, నరేశ్, రాజు, అమేర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన డీఈ

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని 28వార్డులో గల విద్యనగర్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ డీఈ సంతోష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నాణ్యత పాటించాలన్నారు. ఇందులో సిబ్బంది ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

సారంగపూర్: మండలంలోని అడెల్లి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం బుధవారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో బాగంగా వారంరోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌చాంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ వారంరోజుల పాటు ఉత్సాహంగా వివిధ కార్యక్రమాలు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. . ప్రతీ విద్యార్థి తప్పకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.

పాఠశాలలను సందర్శించిన జిల్లా పరిశీలకులు



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా పరిశీలకులు

మామడ: మండలంలోని మామడ, కొరికటిల్, మామడ కేజీబీవీ పాఠశాలలను బుధవారం జిల్లా పరిశీలకులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో త్రీ ఆర్స్‌ను పరిశీలించారు. అలాగే రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు ఉపాధ్యాయులు అందజేశారు. ఇందులో జిల్లా పరిశీలకులు హారీశ్‌రెడ్డి, దామోధర్, ఎంఈవో విజయ్‌కుమార్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

సారంగపూర్: మండలంలోని రాంసింగ్‌తండా, ఆదివాసి గూడ, సిర్పెల్లి, కుప్టి, దుప్యాతండా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఎంఈవో మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు రిజిష్టర్లు, మధ్యాహ్న భోజన రికార్డులు, తదితర విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయడు తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే విద్యార్థుల అభ్యసనాభివృద్ధి పెంచాలని, విద్యార్థుల నమోదు శాతం సైతం పెంచాలని ఎంఈవో పేర్కొన్నారు.

రక్తదానం చేసిన కలెక్టర్ గన్‌మన్

నిర్మల్‌ఖిల్లా: సారంగాపూర్ మండలం యాకర్‌పెల్లి గ్రామానికి చెందిన నర్సవ్వ అనే మహిళకు అత్యవసరంగా బీ నెగిటివ్ రక్తదానం అవసరం అయింది. డాక్టర్ ముఖేష్ ఫోన్ వెంటనే రక్తదానం అవసరమని కలెక్టర్ గన్‌మన్ పెంట సందీప్‌కు సమాచారం అందించారు. స్పందించి డ్యూటీ ఉన్న పెంట సందీప్ వెంటనే ఏరియా ఆసుపత్రికి చేరుకోని రక్తదానం చేశారు. ఇందులో ఆసుపత్రి సూపరిండెంట్ సురేష్ పాల్గొన్నారు.

దుకాణాల తనిఖీ

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న దుకాణాలను మున్సిపల్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఇందులో ఇన్‌చార్జీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మురారి, ఆరోగ్య సహాయకుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మామడలో వైద్యశిబిరం

మామడ: స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు అగ్నిషిక, మధురి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

పుత్ర కామేష్టి యాగం పూర్తి



యాగంలో పాల్గొన్న దంపతులు

యాగం చేయిస్తున్న సత్యవీర్ స్వామిజీ

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామిజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమి నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలు ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం వారికి యోగాసనాలు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. యాగం నిర్వహణలో స్వామిజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. ఇంకా వివరాలు తెలుసుకోవాలనుకుంటున్న వారు 9248828666లో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందని తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి

- కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసిన మంత్రి జోగు రామన్న
- ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయండి
- సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సహకరించాలని విన్నపం
- మంత్రి వెంట ఎంపీ నగేశ్, వేణుగోపాలాచారి



కేంద్ర మంత్రితో భేటీలో మంత్రి జోగురామన్న, ఎంపీ నగేశ్, వేణుగోపాలాచారి

ఎదులాపురం(ఆదిలాబాద్): ఢిల్లీ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న పలువురు కేంద్ర మంత్రులను కలిసి అభివృద్ధి పనులకు నిధులివ్వాలని కోరారు. రాష్ట్రంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రావాల్సిన నిధుల విషయంలో కేంద్ర మంత్రులతో చర్చించారు. మంత్రి వెంట ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి తదితరులు ఉన్నారు. మొదట కేంద్ర మంత్రి మహేశ్‌శర్మను కలిసి ఆదిలాబాద్‌లో జంతు, పశు జీవవైవిధ్య ప్రదర్శనశాల ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రూ.185 కోట్లతో ప్రతిపాదనలు అందించిందని, ఇందులో వాటా రూ.125 కోట్లు త్వరగా విడుదల చేయాలని కోరారు. మిగిలిన వాటాలో రాష్ట్ర ప్రభుత్వం రూ.45 కోట్లు, అంకుశ్ స్వచ్ఛంద సంస్థ రూ.20 కోట్లు ఇచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేయనున్నట్లు మంత్రి వివరించారు. కరీంనగర్ హెడ్ క్వార్టర్స్‌లో కేటగిరి వన్ విభాగంలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మహేశ్‌శర్మ ఫిబ్రవరి 6న హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ అంశాలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు.

- అనంతరం సామాజిక, న్యాయ శాఖ మంత్రి థావర్‌చంద్ గెహ్లాట్‌తో బీసీ వర్గాల సమస్యలు, స్కాలర్‌షిప్‌లపై చర్చించారు. కొత్తగా 15 బీసీ హాస్టళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు గతంలోనే కేంద్రానికి పంపామని, అందుకు సంబంధించిన నిధులు, అనుమతులు త్వరగా విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పోస్ట్‌మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను త్వరగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 113 బీసీ కులాలు ఉన్నాయని, ఇందులో కేవలం 85 కులాలను మాత్రమే ఓబీసీ కులాలుగా గుర్తించబడ్డాయని మంత్రి తెలిపారు. మిగిలిన కులాలను ఓబీసీలుగా గుర్తించకపోవడంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో వారికి అన్యాయం జరుగుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి థావర్‌చంద్ గెహ్లాట్ త్వరలోనే ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు. కమిషన్ ఏర్పాటుతో ఓబీసీ సమస్య పరిష్కారమవుతోందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని మంత్రి జోగురామన్న తెలిపారు.
- రాష్ట్ర అభివృద్ధిపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి ఆల్ఫోన్స్‌తో చర్చించారు. ఆదిలాబాద్‌లో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్న మంత్రి, అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా కుంటాల, పొచ్చెర జలపాతాలను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి అభివృద్ధి చేయడానికి సంబంధించిన రూ.141 కోట్లతో కూడిన ప్రతిపాదనలు కేంద్రానికి గతంలో పంపామని గుర్తు చేశారు.
- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి అనంత్‌గీతేతో రాష్ట్రంలోని భారీ పరిశ్రమల అభివృద్ధి అంశాలపై చర్చించారు. రామగుండం ఫర్టిలైజర్, సీసీఐ ఏర్పాటుపై చర్చించగా, ఈ రెండు అంశాలను త్వరలోనే పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. వారి వెంట సీతారాం నాయక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

డీఎఫ్‌వోకు ఉత్తమ సేవా పురస్కారం

- కొత్త ఏడాదిని పురస్కరించుకొని ప్రకటించిన ప్రభుత్వం
- గతంలో పలు అవార్డులు అందుకున్న డీఎఫ్‌వో
- జిల్లాలో అగ్నిమాపక నివారణలపై విస్తృత ప్రచారం



డివిజనల్ అధికారి సారంగి సందన్న

ఆదిలాబాద్: తెలంగాణ రాష్ట్రంలో అగ్నిప్రమాదాల నివారణ, అవగాహన కార్యక్రమాలకుగాను ఉమ్మడి జిల్లా అగ్నిమాపకశాఖ డివిజనల్ అధికారి సారంగి సందన్నకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పథక పురస్కారం ప్రకటించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గతేడాదిలో చేసిన సేవలకుగాను ప్రభుత్వం ఆయా విభాగాల్లో ఈ పురస్కారాలకు ఉత్తమ అధికారులను ఎంపిక చేసింది. గతేడాదిలో డీఎఫ్‌వో జిల్లాలో అగ్నిప్రమాదాలు నివారణతోపాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 540 పాఠశాలల్లో ఫైర్ డ్రిల్ నిర్వహించారు. గతేడాది ఏడు భారీ అగ్నిప్రమాదాలు, 643 చిన్న అగ్నిప్రమాదాలు మాత్రమే జరిగాయి. జిన్నింగ్ మిల్లులు, పాఠశాలలు, ఆస్పత్రుల్లో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతోపాటు హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల రక్షణ, నీటి సరఫరా సైతం శాఖ నుంచి చేశారు. 2012లో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కూడా ఈయనకు సేవా పథకం అందుకున్నారు. 2013, 2015 సంవత్సరాల్లో ఉత్తమ అధికారిగా అవార్డులు దక్కా యి. జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాలో ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు. గతేడాది ఖానాపూర్, చెన్నూర్ ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు స్థల సేకరణ చేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ఫైర్‌స్టేషన్‌లకు కొత్త వాహనాలు వచ్చేలా చూశారు. ఇవన్నీ గతేడాదిలో చేసిన సేవలకు ప్రభుత్వం పథకానికి ఎంపిక చేసింది. పురస్కారం రావడంపై సందన్న సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు డీసీసీ అధ్యక్షుడి తనయుడి ఎంపిక



ఏలేటి సృంజిత్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తనయుడు ఏలేటి సృంజిత్ రెడ్డి ఎంపికయ్యాడు. చిన్న వయస్సులోనే అండర్ 14 రాష్ట్ర క్రికెట్ జట్టులో స్థానం సంపాదించారు. సృంజిత్‌రెడ్డి వయస్సు ప్రస్తుతం 11ఏళ్లు. అండర్-14 జట్టు ఎంపిక కోసం నిర్వహించిన పోటీల్లో సృంజిత్ సత్తా చాటి జట్టులో స్థానం సంపాదించాడు. ఇప్పటికే సృంజిత్‌రెడ్డి ఆల్‌రౌండర్‌గా పలు మ్యాచ్‌లలో ఉత్తమ ప్రతిభ చాటాడు. ఇప్పటివరకు ఆయన ఆడిన 9మ్యాచ్‌లలో 4 సార్లు 5 వికెట్లు సాధించడంతోపాటు, 3 సార్లు 4 వికెట్లు పడగొట్టి మొత్తం 33 వికెట్లు సాధించాడు. కేరళలో ఈ నెల 7 నుంచి 21వరకు జరిగే మ్యాచ్‌లలో ఆయన రాష్ట్ర జట్టు తరపున ఆడనున్నారు. ఈ మేరకు జనవరి 5న కేరళకు బయలుదేరి వెళ్లనున్నారు.

నిజాయతీ చాటిన రైతు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నల్ల రాజయ్య అనే రైతు బుధవారం తన నిజాయితీతో ఖాతాలో జమ అయిన అదనపు డబ్బులను తిరిగి ఏకేపీ అధికారులకు అందజేశారు. వివరాల్లోకి వెళ్లితే..నర్సింగాపూర్ గ్రామ రైతు రాజయ్య తన ధాన్యంను ఐకేపీ కొనుగోలు కేంద్రంలో విక్రయించాడు. దీనికి సంబంధించి ధాన్యం డబ్బులు రాజయ్య బ్యాంకు ఖాతాలో రూ.24,779 జమ చేశారు. తిరిగి మళ్లీ అదే ఖాతాలో మరో రూ.24,779 అదనంగా జమ కావడంతో అవాక్కయ్యాడు. వివరాలు పరిశీలించి ఐకేపీ వీఓ, సీఏల తప్పిదంతో అదనంగా డబ్బులు జమ అయినట్లు తెలుసుకుని వాటిని తిరిగి డీడీ రూపంలో ఐకేపీ అధికారులకు అందజేశారు. రైతు రాజయ్య ఖాతాలో జమ అయిన డబ్బులు తిరిగి ఇవ్వడంతో అధికారులు అభినందించారు.



డబ్బులను ఐకేపీ అధికారులకు అప్పగిస్తున్న రైతు



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.




పుణ్యస్నానాలు చేసి గుహనుంచి బయటికి వస్తున్న భక్తులు

జై జంగో.. లింగో

- జనసంద్రమైన 'కప్లె' పుణ్యక్షేత్రం
- దీక్షాదారుల ప్రత్యేక పూజలు
- వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు

కెరమెరి(ఆసిఫాబాద్): కెరమెరి మండలం తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దున ఉన్న శంకర్‌లొద్ది సమీపంలో గల కప్లె పుణ్యక్షేత్రం జనసంద్రమైంది. తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ భక్తులు వేలాదిగా తరలివచ్చి కప్లె గుహను సందర్శించారు. ఈ పుణ్యక్షేత్రానికి 3500 ఏళ్ల నాటి చరిత్ర ఉందని కటోడా సిడాం భీము చెప్పారు. సాధారణ భక్తులతో పాటు 'జై జంగో.. జై లింగో' భక్తులు కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఇక్కడ జంగుబాయి, భీమదేవర, పోచమ్మ తల్లి బస చేసి ఉందని భక్తుల నమ్మకం.


బారులు తీరిన మహారాష, చత్తీస్‌గఢ్ భక్తులు


గుహలోకి వెళ్తున్న భక్తులు

పాదాలపై నడుస్తూ..

భక్తులు గుహలోని దేవాతా మూర్తులను దర్శించుకునేందుకు సుమారు కిలో మీటరు దూరం గుహలో కూర్చుని పాదాలపై వెళ్లి పవిత్రమైన నదిలో పుణ్యస్నానాలు చేశారు. గుహ మధ్యలో 'దొంగల గుర్తు పట్టే దర్వాజ' కూడా ఉంది.

శివలింగాన్ని దర్శించుకున్న భక్తులు..

నెల రోజులుగా నియమ నిష్టలతో చేపట్టే జై జంగో.. జై లింగో స్వాములతోపాటు భక్తులు శంకర్‌లొద్ది సమీపంలోని శివలింగాన్ని దర్శించుకున్నారు. జై జంగో.. జై లింగో నామస్మరణతో శంకర్‌లొద్ది దద్దరిల్లింది.


శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు


గుహ లోపల నీటి గుండంలో స్నానాలు చేస్తున్న భక్తులు


దుర్గాదేవి ప్రతిమను బయటికి తీసుకవస్తున్న భక్తులు


శివలింగం దర్శనానికి బారులు తీరిన భక్తులు


రామానంద్, మాధవరావు చిత్రపటాలు

'గంగ' తీరం.. జన సాగరం

జైనథ్(ఆదిలాబాద్): జైనథ్ మండలంలోని డొల్లార గ్రామ సమీపంలో పెన్‌గంగ నదీ తీరాన బుధవారం నిర్వహించిన గంగ జాతరకు భక్తజనులు పోటెత్తారు. భక్తులు నదిలో పుణ్య స్నానాలు ఆచరించి పిండి వంటలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం నది ఒడ్డున గల రామానంద్, మాధవురాజ్ మహారాజ్‌ల ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. నదీతీరంలో రథ ప్రతిష్ఠ నిర్వహించారు. మహరాజ్‌ల పాదుకలను మహారాష్ట్రలోని బోరి సంస్థాన్ నుంచి పాదయాత్రగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం భక్తుల దర్శనార్థం రథయాత్ర ఏర్పాటు చేశారు. గంగ మాతకు హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. గత 129 ఏళ్ల నుంచి ఈ జాతర ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.

ఆకట్టుకున్న జాతర..

నదీ తీరాన నిర్వహించిన జాతర ఆకట్టుకుంది. రంగులరాట్నం, మౌత్‌క కూవ, డిస్నీ డ్యాన్స్‌లతో పాటు దుకాణ సముదాయాలు ఆకట్టుకున్నాయి.


కాల దహీహండీ నిర్వహిస్తున్న భక్తులు


భజనలు చేస్తున్న భక్తులు


జనసంద్రమైన గంగా నదీ తీరం


గంగమ్మకు మొక్కుతున్న యువతి

- అంధత్వాన్ని జయిస్తున్న విద్యార్థులు
- కళ్లు లేకున్నా చదువులో రాణింపు
- నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి, 6న వర్ధంతి

చుట్టూ చీకట్లు.. వెలుగులు చూడని జీవితాలు.. ప్రపంచం ఎలా ఉంటుందో తెలియదు.. అద్దంలో తన రూపమెలా ఉంటుందో చూడలేదు.. భవిష్యత్ అంతా నలుపే.. అనుకున్న వారి జీవితాల్లో వెన్నెల కాసింది. చూపులేని వాళ్లకు దారిచూపింది.. జీవితానికి సరిపడా అక్షర వెలుగుల్ని నింపింది. ఆ వెన్నెలే లూయి బ్రెయిలీ.. అంధుల కోసం ఒక లిపిని రచించి ఆరాధ్య దైవంగా నిలిచాడు. నేడు ఆయన జయంతి సందర్భంగా మంచిర్యాలలోని అంధుల పాఠశాలను 'సాక్షి' సందర్శించింది. విద్యార్థులతో ముచ్చటించింది..

బ్రెయిలీలిపితో అక్షరాలు రాస్తున్న అంధ విద్యార్థులు



అంధులకు 'బ్రెయిలీ' వెలుగు

ఉమ్మడి జిల్లాలో ఏకైక అంధుల పాఠశాల

ఉమ్మడి జిల్లాలో అంధులు 500లకు పైగానే ఉన్నారు. వీరికి ప్రభుత్వం తరుపున ప్రత్యేక పాఠశాలలు లేవు. మంచిర్యాల పట్టణంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'సాయి అంధుల పాఠశాల'ను ఏర్పాటు చేసి గత ఎనిమిదేళ్లుగా పలువురు అంధ విద్యార్థులకు ఉచితంగా విద్యను, వసతిని అందిస్తున్నారు. దాతల సహాయంతో నిర్వహిస్తున్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 20 మంది అంధ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు, భోజన వసతిని కల్పిస్తున్నారు. మరికొందరు హైదరాబాద్‌లోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో చదువుతున్నారు. మంచిర్యాల అంధుల పాఠశాలలో వీరికి విద్యతో పాటు, సంగీతం, నృత్యం, వాయిద్యం, యోగా, మెడిటేషన్, కరాటే, అబాకస్, ఆటలు, కంప్యూటర్‌లో శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వమే ఒక అంధుల పాఠశాలను నెలకొల్పి, వారికి విద్యను అందించేలా అన్ని ఏర్పాట్లు చేస్తే జిల్లాలోని అంధులకు మరింత లబ్ధి చేకూరే అవకాశం ఉంది. బ్రెయిలీ లిపి ద్వారా చదివేందుకు వీలుండగా, కంప్యూటర్ కీబోర్డులు సైతం అందుబాటులోకి రావడంతో వీరికి సాంకేతిక విద్య కూడా దగ్గరైంది.

జనవరి 4న జన్మించిన లూయిస్ బ్రెయిలీ

మంచిర్యాలటౌన్: 1809 జనవరి 4న లూయిస్ బ్రెయిలీ ప్యారీస్‌కు సమీపంలోని క్రూవే గ్రామంలో మోనిక్ బ్రెయిలీ, సైమన్‌రెనె బ్రెయిలీ దంపతులకు జన్మించారు. గుర్రాలశాలలో పని చేస్తున్న తండ్రితో పాటు వెళ్లిన బ్రెయిలీకి ఓ ప్రమాదంలో కళ్లు పోవడంతో తన నాలుగో ఏటనే బ్రెయిలీ పూర్తిగా గుడ్డివాడయ్యాడు. పాఠశాలకు వెళ్లి కేవలం వినడం ద్వారా పాఠాలు నేర్చుకున్నాడు. అక్షరాలు చదవలేని లూయిని చూసిన అతడి తండ్రి చెక్కపై అక్షరాలు చెక్కి ఇచ్చాడు. తర్వాత అంధుల పాఠశాలకు వెళ్లిన లూయిస్ లెన్‌టెప్ పద్ధతిలో రాగిరేకులపై రాసిన అక్షరాలను చదువుకోవాలంటే ఇబ్బందిగా ఉండేది. అయినా వాటిని అర్థం చేసుకుని చదువుకున్న లూయిస్, పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చేవాడు. తన 17వ ఏటనే అదే పాఠశాలలో లూయిస్ ఉపాధ్యాయుడిగా మారారు. అంధులకు చదువు చెప్పాలంటే వారికి లిపి కావాలి. స్పర్శ తప్ప మరో మార్గంలో వారు స్వయంగా చదువుకోలేరని గుర్తించాడు. అందుకే మామూలు ప్రింటింగ్ పద్ధతి కాకుండా, చేతి స్పర్శ తగిలేలా లిపిని రూపొందించాడు. ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయంలో ఐదేళ్ల కష్టపడి ఆరు చుక్కలతో కూడిన, సులభమైన లిపిని కనుగొన్నాడు. చుక్కల రూపంలో ఉన్న లిపిని తయారు చేసిన లూయిస్, ఆ లిపికి అతడి పేరులోని చివరి పదాన్ని కలిపి 'బ్రెయిలీ లిపి'గా మార్చాడు. ఆ లిపి కొద్ది రోజుల్లోనే ప్రపంచ ప్రాచుర్యం పొందింది. ఇప్పటికే బ్రెయిలీ లిపిలో అనేక గ్రంథాలు, పుస్తకాలు ముద్రించారు. కంప్యూటర్‌ను సైతం ఉపయోగించడంలోనూ అంధులు ముందుంటున్నారు. క్షయవ్యాధితో బ్రెయిలీ 1852 జనవరి 6న మరణించినా, తన లిపితో అంధుల గుండెల్లో కలకాలం జీవిస్తున్నాడు.



లూయి బ్రెయిలీ



సంగీత సాధనలో అంధ విద్యార్థి

చదువుకునే అవకాశం ఇచ్చారు



నేను చెన్నూర్ మండలం నర్సక్కపేట నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్నాను. నాకు కళ్లు లేకున్నా అందరిలాగే చదువుకునే అవకాశం బ్రెయిలీ లిపితో కలిగింది. మేం చక్కగా రాయడం, చదవడం చేస్తున్నాం. ఇదే లిపితో బాగా చదువుకుని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఉంది. మాలాంటి అంధులు ప్రతి ఒక్కరూ చదువుకుని, బ్రెయిలీ ఆశయాలకు అనుగుణంగా అంధులకు ఉపయోగపడేలా ఉండాలి.

- నగరం అంజలి, తొమ్మిదో తరగతి

ఆరు చుక్కలతోనే చదువు



ఆదిలాబాద్ మండలం తుర్కచాంద నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్నాను. బ్రెయిలీ రూపొందించిన లిపిలో ఆరు చుక్కలతో తెలుగు, ఇంగ్లిష్ భాషలను చక్కగా నేర్చుకుంటున్నాం. అందరిలాగే మేం కూడా చదవడం, రాయడం చేస్తున్నాం. గుడ్డివారిగా పుట్టామన్న బాధను మరచిపోయేలా చదువుపై దృష్టి పెడుతున్నాం. బ్రెయిలీలా నేను కూడా బాగా చదువుకుని మంచి పేరు తెచ్చుకుంటాను.

- కొంతం సోనమ్మ, తొమ్మిదో తరగతి

మనో నేత్రమే ఆయుధం



వాంకిడి నుంచి వచ్చి మంచిర్యాలలో చదువుతున్నాను. అంధురాలిగా పుట్టాననే బాధ ఏమీ నాకు లేదు. మా పాఠశాలలో ఆ తేడానే రాకుండా మంచి బోధన అందిస్తున్నారు. తల్లిదండ్రులు దూరంగా ఉన్న బాధనే లేకుండా పోయింది. బాగా చదివి ఉన్నత ఉద్యోగం సాధించాలనే తపన నాలో ఉంది. మాకున్న మనోనేత్రం బ్రెయిలీలిపి, దీని సహకారంతో కష్టపడి బాగా చదువుతాను. మంచి ఉద్యోగం సాధిస్తాను. భవిష్యత్‌లో సమాజానికి సేవ చేయాలనుంది.

- పి. దీపిక, ఏడో తరగతి

ఎన్ని రోజులైనా అంధులకు సేవ చేస్తాం..



అంధులకు సేవ చేసేందుకు మేం ఎప్పుడూ సిద్ధమే. జిల్లాలోని నిరక్షరాస్యులైన అంధులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం చేయూతను అందించకపోయినా, దాతలు అందిస్తున్న సహకారంతో మా పాఠశాల నడుస్తోంది. ప్రభుత్వం, దాతలు సహకరిస్తే ఎంతో మంది జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగించవచ్చు.

- అశోక్‌రావు, సాయి అంధుల పాఠశాల నిర్వాహకుడు






అంధ విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు



బ్రెయిలీ లిపిలో విద్యార్థులు రాసిన జవాబు పత్రం



బ్రెయిలీ లిపిని రాసేందుకు ఉపయోగించే పలక

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలికి సన్మానం



నీలాబాయికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా ఎంపికైన నీలాబాయిని పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు బుధవారం సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నీలాబాయి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ బండారి సతీశ్, ఆదిలాబాద్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు విజ్జగిరి నారాయణ, అశోక్, సతీశ్, మమత, శ్రీదేవి, ఆశమ్మ పాల్గొన్నారు.

బహిరంగ సభకు స్థల పరిశీలన



అధికారులతో సమావేశమైన జేసీ కృష్ణారెడ్డి

జైనథ్(ఆదిలాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కోర్టా–చనాఖా బ్యారేజీ పనుల పరిశీలనకు రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు రానుండడంతో బుధవారం జేసీ కృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. బ్యారేజీ సమీపంలో క్యాంప్ ముందర భాగంలో బహిరంగ సభ కోసం స్థలాన్ని ఎంపిక చేసే విషయం గురించి చర్చించారు. ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. అంతకుముందు పెన్‌గంగ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటరీ నిర్మాణానికి చేపడుతున్న భూ సేకరణ గురించి రైతులతో మాట్లాడారు. త్వరలోనే భూములు కోల్పోయిన రైతులందరికి పరిహారం అందిస్తామని, అప్పటివరకు పనులకు అడ్డుపడకుండా ఉండాలని రైతులను కోరారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ రావుత్ మనోహర్, మంత్రి తనయుడు జోగు మహేందర్, నాయకులు తల్లెల చంద్రయ్య, సర్పంచ్ లింగారెడ్డి, బొల్లు అడెల్లు, అయిండ్ల భగవాన్‌దాస్, భోజన్న, ఇతర అధికారులు ఉన్నారు.

దిలావర్‌పూర్‌లో షూటింగ్ సందడి

దిలావర్‌పూర్(నిర్మల్): దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సినిమా చిత్రీకరించారు. సాయిసుధ ప్రొడక్షన్స్‌పై దర్శకుడు జాన్‌జెక్కీ ఆధ్వర్యంలో నిర్మాత భాస్కర్ నిర్మిస్తున్న 'దఫ్నీ' సినిమాలోని సన్నివేశాల్ని చిత్రీకరించారు. నిర్మల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత ఐదురోజులుగా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హీరోయిన్ తరుణిక హీరో గౌతమ్ మధ్య జరిగే పరిచయ సన్నివేశాలను కళాశాలలో స్థానిక విద్యార్థుల నడుమ చిత్రీకరించారు. మరో మూడురోజులు శ్రీమాతన్నపూర్ణ పాపహరేశ్వరాలయం, దిలావర్‌పూర్ పరిసరాల్లోని పంటచేలలో చిత్రంలోని పలు సన్నివేశాలు చిత్రీకరించడం జరుగుతుందని ప్రొడక్షన్ మేనేజర్‌శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజవరప్రసాద్, చిత్రయూనిట్ సభ్యులు దిలావర్‌పూర్‌కు చెందిన బెల్లాజి రాజు,కస్ట్యూమ్ మేనేజర్ నందినిలు పేర్కొన్నారు.



సినిమా చిత్రీకరిస్తున్న దృశ్యం

దారి చూపుతున్న ఆత్మవిశ్వాసం

- అన్ని రంగాల్లో రాణిస్తున్న అంధులు
- అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులు
- నేడు బ్రెయిలీ జయంతి

నిర్మల్: కళ్లల్లో నిండిన కారుచీకట్లను ఆత్మవిశ్వాసమనే ఆయుధంతో చీలుస్తున్నారు. ఆ తర్వాత ఎంతటి అవాంతరాలనైనా దాటుకుంటూ పోతున్నారు. అంధత్వం తమకేం అడ్డు రాదని నిరూపిస్తూ పలువురు అంధులు రాణిస్తున్నారు. నేడు బ్రెయిలీ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..

అంధత్వాన్ని జయించి..



కర్రసాయంతో ఆఫీస్‌లో నడుస్తున్న సుకుమార్

జిల్లాలోని నర్సాపూర్(జి) మండలకేంద్రానికి చెందిన శోభ, గంగారాం దంపతుల కుమారుడు గజాల సుకుమార్. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని పశుసంవర్ధక శాఖలో ఆఫీస్ సబార్డినేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. పుట్టుకతోనే అంధుడు కావడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. చివరకు స్నేహితులు, కుటుంబసభ్యుల సహకారంతో హైదరాబాద్‌లోని దారుషిఫాలో గల ప్రభుత్వ అంధుల పాఠశాలలో బ్రెయిలీ లిపిలో చదవడం ప్రారంభించారు. ఒకటి నుంచి పదోతరగతి వరకు అక్కడే పూర్తిచేశారు. ఆ తర్వాత అందరిలాగే మెహదీపట్నంలోని ఎల్‌బీ కాలేజీలో ఇంటర్, విద్యానగర్‌లోని ఎస్‌వీఎస్ కళాశాలలో డిగ్రీ చదివారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో బీఈడీ పూర్తిచేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో చేరారు. పీజీ చేస్తున్న సమయంలోనే పశుసంవర్ధక శాఖలో ఉద్యోగం వచ్చింది.

వైకల్యాన్ని వెక్కిరించేలా..



ఫోన్‌లో వాయిస్ ద్వారా నంబర్లను తెలుసుకుంటున్న ప్రభాకర్

కరీంనగర్ జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌కు చెందిన సరోజ, హన్మంతు దంపతుల కుమారుడైన ఐప్పకాయల ప్రభాకర్ పుట్టుకతోనే అంధత్వ సమస్యలను ఎదుర్కొన్నారు. ఎడమకన్ను పూర్తిగా కనిపించకపోయేది. కుడికన్ను కొద్దిగా చూపునిచ్చేది. ఆ చూపు కూడా నీకెందుకన్నట్లుగా.. పదమూడేళ్ల వయసులో క్రికెట్ ఆడుతుండగా బాల్ వచ్చి సరిగ్గా కుడికన్నుకే తగిలింది. దీంతో ఉన్న చూపు కూడా పోయింది. అప్పటి వరకు సాధారణ స్కూల్లో చదువుకున్న ఆయన మొత్తం కంటిచూపు పోవడంతో హైదరాబాద్‌లోని దారుషిఫా అంధుల పాఠశాలలో చేరారు. పదోతరగతి వరకు అక్కడే చదివారు. 1998లో వంచలిగూడ జూనియర్ కళాశాలలో ఇంటర్, విద్యానగర్‌లోని ఎస్‌వీఎస్ కళాశాలలో 2001లో డిగ్రీ పూర్తిచేశారు. చదువు పూర్తికాగానే 2002లో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించారు. మొదట కరీంనగర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా చేశారు. పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా నిర్మల్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ కార్యాలయానికి వచ్చారు. వైకల్యాన్ని వెక్కిరించేలా ప్రభాకర్ జీవితంలో విజేతగా నిలిచారు.

ఉపాధ్యాయుడిని కావాలని..



వాయిస్ కీబోర్డు ద్వారా బ్యాంకులో విధులు నిర్వర్తిస్తున్న శేఖర్

నిర్మల్‌లోని ఎస్‌బీహెచ్ ప్రధాన కార్యాలయంలో సింగిల్ విండో ఆపరేటర్(ఎస్‌డబ్ల్యూవో)గా అందరికీ సహాయం చేస్తూ కనిపిస్తారు పుప్పాల శేఖర్. అక్షరాలు కనిపించకున్నా శబ్దం ఆధారంగా పనిచేసుకుపోతున్నారు. పెంబి మండలకేంద్రానికి చెందిన పుప్పాల లక్ష్మి, నర్సయ్య దంపతుల కుమారుడైన శేఖర్ పుట్టుకతోనే అంధుడు. బంధుమిత్రుల సలహాతో కుటుంబసభ్యులు ఆయనను హైదరాబాద్‌లోని దారుషిఫా ప్రభుత్వ అంధుల పాఠశాలలో చేర్పించారు. పదోతరగతి వరకు అక్కడే చదివారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లోని ఎల్‌బీ కళాశాలలోనే పూర్తిచేశారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలన్న లక్ష్యంతో నిజామాబాద్‌లో టీటీసీ పూర్తిచేశారు. తనకాళ్లపై తాను నిల్చోవాలన్న తపనతో పోటీపరీక్షలకు సిద్ధమయ్యారు. సాధారణ అభ్యర్థులతో పోటీపడి పరీక్షల్లో, ఇంటర్వ్యూలో సత్తాచాటారు. బ్యాంకులో కొలువు సాధించి నిర్మల్ ఎస్‌బీహెచ్ మెయిన్‌బ్రాంచ్‌లో ఎస్‌డబ్ల్యూవోగా సేవలందిస్తున్నారు.

చీకటి దాటుకుని..



కుంటాల మండలకేంద్రానికి చెందిన సుజాత, మోహన్‌రావుల కుమారుడు నాగులపెల్లి సాయికృష్ణ. పుట్టుకతోనే కళ్లకు సంబంధించిన వ్యాధితో బాధపడ్డారు. మొదట్లో కాస్త కనిపించినా రోజురోజుకూ ఆ వ్యాధి దృష్టిని హరిస్తూ తనను అంధుడిగా మార్చేసింది. చిన్నతనంలో ప్రత్యేక అంధుల పాఠశాలలో చదివేందుకు హైదరాబాద్ వరకు వెళ్లేందుకు ఇష్టపడలేదు. స్థానికంగా కుంటాలలోనే సృజన విద్యాలయంలో ఏడోతరగతి వరకు చదివారు. అమ్మానాన్న, బంధుమిత్రుల సహకారం స్థానిక జెడ్పీఎస్ఎస్‌లోనే ఎనిమిది నుంచి పదో తరగతి వరకు పూర్తిచేశారు. అనంతరం కల్లూర్‌లోని వాసవి కళాశాలలో ఇంటర్ పూర్తిచేసి, డిగ్రీలో చేరారు. 2009 డిగ్రీ మొదటి సంవత్సరంలోనే ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం జిల్లా కో–ఆపరేటివ్ కార్యాలయంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

దళిత బస్తీ భూములు పరిశీలన



భూములు పరిశీలిస్తున్న గోపి

ఇచ్చోడ(బోథ్): ఇచ్చోడ మండలం ముక్రా(కె) గ్రామంలో బుధవారం సబ్ కలెక్టర్ గోపి దళిత బస్తీ భూములను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన భూముల సాగును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన దళితులందరికీ మూడెకరాల భూమి పంపిణీ చేసిందని ఆయన తెలిపారు. పంపిణీ చేసిన భూముల్లో దళితులు సాగు చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్ సింగ్, ముక్రా (కె) వీడీసీ చైర్మన్ గాడ్గే సుభాష్, ఆర్ఐ నవీన్‌కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యమైన భూములనే అందించాలి

జైనథ్(ఆదిలాబాద్): రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితుల కోసం చేపడుతున్న దళిత బస్తీ పథకంలో భాగంగా నాణ్యమైన భూములను మాత్రమే అందించాలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ గోపి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మాకోడ, బెల్గాం, సాంగ్వి, కరంజి, గ్రామాల్లో దళిత బస్తీ కోసం ఎంపిక చేసిన భూములను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ బొల్లెం ప్రభాకర్, మాకోడ సర్పంచ్ నిమ్మల స్వామిరెడ్డి, రైతులు, లబ్ధిదారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

జైనథ్(ఆదిలాబాద్): జైనథ్ మండలం బెల్గాం గ్రామ శివారులో అంతర్రాష్ట్రీయ రహదారి మూల మలుపు వద్ద శ్రీకాకుళం జిల్లాకు చెందిన వినయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వినయ్ హైదరాబాద్‌లో ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. జియో టవర్ల నిర్వహణ పనుల నిమిత్తం ఆదిలాబాద్‌కి వచ్చాడు. బుధవారం ఉదయం బైక్‌పై ఆదిలాబాద్ నుంచి బేల వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బెల్గాం బ్రిడ్జి వద్ద మూల మలుపును ఊహించలేకపోయాడు. బైక్ వేగం ఎక్కువగా ఉండడంతో మలుపు వద్ద ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో రోడ్డు కిందకు జారిపోయాడు. కాగా బ్రిడ్జి కోసం రోడ్డుకు ఇరువైపులా రాళ్ల కట్టలు నిర్మించడంతో రాళ్లు తగిలి తీవ్రగాయాలయ్యాయి. వెన్నుపూస భాగంలో, కుడి చేతి వేళ్లకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108లో రిమ్స్‌కి తరలించారు.

మట్కా మాయ..

- జిల్లాలో జోరుగా దందా
- కోట్లాది రూపాయలు చేతులు మారుతున్న వైనం
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- ఏడాదిలో 109 కేసులు నమోదు
- రూ.1.82 లక్షల నగదు స్వాధీనం
- ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు



జిల్లాకేంద్రంలో ఇద్దరు మట్కా నిర్వాహకుల అరెస్టు చూపుతున్న పోలీసులు(ఫైల్)

ఆదిలాబాద్: జిల్లాల్లో మట్కాదందా జోరుగా సాగుతోంది. నిత్యం ఎక్కడో ఓ చోట మట్కా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు నమోదైన కేసుల్లో చిన్నాచితక నిర్వహకులే అరెస్టు కాగా, వారి వెనక ఉన్న బడా నిర్వాహకులు మాత్రం పోలీసులకు చిక్కడం లేదు. జిల్లా కేంద్రంలో పోలీసులు దాడులు నిర్వహిస్తున్నప్పటికి పూర్తిస్థాయిలో నియంత్రించడం లేదు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ మట్కా, పేకాట దందాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా సగటు మనిషి జీవితాన్ని మట్కా దందా నాశనం చేస్తోంది. వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, యువత మట్కాకు బానిసై డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ జీవితాలను చిద్రం చేసుకుంటున్నారు. కూలీలు దినమంతా కష్టపడి సంపాదించిన సొమ్మును ఈ జూదంలో పెట్టడంతో కుటుంబ పోషణభారమై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. కార్మికుల నుంచి కాంట్రాక్టర్లు.. వ్యాపారుల నుంచి రాజకీయ నాయకులు, ఉద్యోగుల వరకు మట్కాలో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో యువత కూడా మట్కాజూదం వైపు ఆకర్షి తులవుతున్నారు. జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దులో ఉండడంతో ఈ మట్కా ఎక్కువగా సాగుతోంది. మహారాష్ట్రకు అనుకొని ఉన్న బేల, జైనథ్ మండలాల్లో కూడా మట్కా దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఏటా కోట్లాది రూపాయలు మట్కాతో చేతులు మారుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముంబాయి ప్రధాన కేంద్రంగా మహారాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో కళ్యాణి, మిలాన్, ముంబాయి, రాజధాని వంటి కంపెనీలు మట్కా నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు ఈ కంపెనీల్లో జిల్లాకు చెందిన వారు కూడా పాల్గొం టున్నారు. ఓపెనింగ్, క్లోజింగ్ నంబర్లపై బ్రాకెట్ నంబర్‌కు పదిరెట్లు చెల్లింపుతో మట్కా జూదం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఓపెన్, సాయంత్రం 6 గంటలకు క్లోజింగ్ ఉంటుంది. మనం ఎంపిక చేసిన నంబర్‌కు లాటరీ తగిలితే మళ్లీ ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందులో లాటరీ తగిలేవారు తక్కువ శాతం.. డబ్బులు పోగొట్టుకునే వారే అధికంగా ఉంటారు. అయితే మట్కా ఆడేవారి సంఖ్య రోజురోజుకు పెరిగి పోతుంది. కార్మికులు, ఉద్యోగులు, నాయకులు అనే తేడా లేకుండా ధనార్జనే ధ్యేయంగా మట్కా దందా సాగిస్తున్నారు.

పట్టణంలో జోరుగా..

జిల్లా కేంద్రంలో మట్కా జోరుగా సాగుతోంది. ముఖ్యంగా కార్మిక వాడల్లో ఎక్కువ సాగుతోంది. ఖానాపూర్, జిన్నింగ్ ఏరియాల్లో, ఖుర్షీద్‌నగర్, పట్టణంలోని తాంసి బస్టాండ్, ఇటీవల స్థానిక ప్రధాన బస్టాండ్ వద్ద గల ఆటోల్లో సైతం మట్కా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు ఇక్కడ ఆటోలు పెట్టుకొని మట్కా నిర్వహిస్తున్నారు. అప్పుడప్పుడు దాడులు చేసే పోలీసులు పూర్తిస్థాయి నిఘా పెట్టకపోవడంతో నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. పోలీసులు దాడులతో పలువురు సెల్‌ఫోన్ మట్కాకు తెరదీశారు. ఒకప్పుడు చిట్టీలపై నంబర్లతో సాగిన ఈ దందా సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో విచ్చలవిడిగా సాగుతోంది. చిట్టీలతో కాకుండా సెల్‌ఫోన్ మెసేజ్‌లతో మట్కా ఆడుతూ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గతంలో లక్షల్లో జరిగే ఈదందా ప్రస్తుతం కోట్ల రూపాయల్లో సాగుతోంది.

జిల్లాలో 2017లో నమోదైన మట్కా కేసులు

కేసులు 109	నిందితులు 142
నగదు స్వాధీనం రూ.1,82,360	

మట్కా నిర్మూలనకు కృషి

జిల్లాలో మట్కా నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. మట్కా కేంద్రాలపై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తున్నాం. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మట్కా అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నాం. ఎక్కడైనా మట్కా, పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. గతేడాది 109 కేసులు నమోదు చేసి రూ.1,82,360 నగదును స్వాధీనం చేసుకున్నాం. అలాగే 142 మందిని అరెస్టు చేశాం. – నర్సింహారెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

- కలెక్టర్ దివ్య దేవరాజన్
- వ్యవసాయశాఖ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దివ్య దేవరాజన్

ఆదిలాబాద్‌టౌన్: వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారుల సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు అందించాలని పేర్కొన్నారు. రైతుల కోసం త్వరలో కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యసాయశాఖ అధికారి ఆశాకుమారి, వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాండ్లే శివకుమార్, ఆష్రాఫ్, సంయుక్త కార్యదర్శి వివేక్, కోశాధికారి రవీందర్, ఏడీఏలు పుల్లయ్య, రమేష్, ప్రమోద్, గణేష్, ఏవోలు సంధ్య, మహేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

144 సెక్షన్ సడలింపు

దిలావర్‌పూర్(నిర్మల్): గత నెలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పోలీస్‌స్టేషన్ పరిధిలో కొనసాగిన 144 సెక్షన్ గురు, శుక్రవారాల్లో సడలించినట్లు దిలావర్‌పూర్ ఎస్సై హరిబాబు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రెండురోజుల పాటు సెక్షన్‌ను సడలించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆంగ్లంపై పట్టుతో ఉపాధి అవకాశాలు

భైంసా(బాసర): ఆంగ్లంపై పట్టుతోనే ఉద్యోగులు లభిస్తాయని పల్లె సృజన కంపెనీ అధ్యక్షుడు గణేశ్ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఐటీ హబ్ అనే సంస్థ ట్రిపుల్‌ఐటీ బాసర‌లో తలపెట్టిన యూనివర్సిటీ పోగ్రామ్ ద్వార శిక్షణ ఇస్తున్నామని అన్నారు. కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ ప్రొఫిసీఎంసీ టెస్టులో శిక్షణ అందుకున్న విద్యార్థులు తమ ప్రతిభను చాటారని అన్నారు. ఈ పరీక్షల్లో 273 మంది విద్యార్థులు పాల్గొనగా 100 శాతం మంది పరీక్షల్లో ఉత్తీర్ణులుయ్యారని అన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో ఎప్పటికప్పుడు మెలుకవులు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బాసర ట్రిపుల్‌ఐటీ వైస్ చాన్సులర్ అశోక్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, కళాశాల సిబ్బంది

భైంసా(బాసర): బాసర ట్రిపుల్‌ఐటీలో బుధవారం నాన్‌టీచింగ్ ఉద్యోగుల క్యాలెండర్‌ను ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాన్‌టీచింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. వీసీ అశోక్, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా విభాగ్ స్థాయి ఖేల్‌కూద్ పోటీలు



ఆసక్తిగా సాగుతున్న ఖోఖో పోటీలు



మాట్లాడుతున్న డీఈఓ రవికాంత్‌రావు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని రాంపూర్ శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఐదు జిల్లాలకు చెందిన విభాగ్ స్థాయి ఖేల్‌కూద్ పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. డీఈవో రవికాంత్‌రావు, మంచిర్యాల, రామగుండం ఎంఈఓలు గుర్రం వివేకానంద్‌రెడ్డి, పూస్కూరి రంగారావు, ఆవాస విద్యాలయం అధ్యక్షుడు మాధవరపు వినయ్‌ప్రకాశ్‌రావు, శ్రీసరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విష్ణువర్ధన్‌రావు, కరీంనగర్ శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడాంశాల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం పెరుగుతాయన్నారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడల్లో తమ పిల్లలు భాగస్వామ్యం అయ్యేలా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆహ్వానితులను సన్మానించగా ఆవాస విద్యాలయం ప్రధానాచార్యులు రావుల రామన్న, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరి రోజు విజేతలుగా నిలిచిన ఆయా జిల్లాలకు చెందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సదర్భంగా విద్యార్థు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి.



వెండితెర



హలో
తిరుమల (నిర్మల్) 11.30, 2.30,6.30, 9.30
ఒక్క క్షణం
వెంకటేశ్వర,(నిర్మల్)11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ
నారాయణ (నిర్మల్) 11.30, 2.30, 6.30, 9.30
మెంటల్ మదిలో
శ్రీకమల (భైంసా), 11.30, 2.30, 6.30, 9.30

ఘనంగా సావిత్రీబాయి జయంతి



సారంగపూర్‌లో..



లక్ష్మణచాంద: సహకార కళాశాలలో..



నిర్మల్‌రూరల్: మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ..

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కుర్రన్నపేట్ బీసీ మహిళ వసతి గృహంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో బీసీ సంక్షేమ అభివృద్ధిశాఖ అధికారి విజయ్‌కుమార్ జిల్లా కన్వీనర్ డాక్టర్ కృష్ణంరాజు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్, మనోజ్‌యాదవ్, మర్కంటి జీవన్, ఊశన్న పాల్గొన్నారు.

బీసీమహాసభ ఆధ్వర్యంలో..

బీసీ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి డీఈవో ప్రణీత నివాళులర్పించారు. ఇందులో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సాయన్న, జిల్లా సెక్టోరియల్ అధికారులు పద్మ, కరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సరస్వతి, రత్నకుమారి, స్వరూప, డాక్టర్ స్వర్ణారెడ్డి, శైలజ, గుమ్ముల అశోక్, రాజన్న పాల్గొన్నారు.

మహిళా సంక్షేమ సంఘంలో..

సామాజిక పరివర్తన మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహిళ మండలి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో అధ్యక్షురాలు నిర్మల, సభ్యులు పాల్గొన్నారు.

శాంతి నగర్‌లో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్‌లో గల బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల భాస్కర్ సావిత్రిబాయికి నివాళులర్పించారు. ఇందులో సంఘం జిల్లా అధ్యక్షులు రామాగౌడ్, గౌరవాధ్యక్షులు డాక్టర్ అశోక్, సుదర్శన్ పాల్గొన్నారు.

టీ–మాస్ ఆధ్వర్యంలో..

స్థానిక టీ- మాస్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో జిల్లా కన్వీనర్ కిషన్‌కుమార్, నాయకులు రామాగౌడ్, మోహీనొద్దీన్, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో..

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిపారు. ఇందులో ప్రిన్సిపాల్ శివప్రసాద్ , తెలంగాణ సామాజిక ప్రజా సంఘం ఐక్య వేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద: స్థానిక సహకార జూనియర్ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పడిగెల గంగాధర్, ప్రధాన కార్యధర్శి బొమ్మెన రాజేందర్, ఉన్నారు.

మామడలో..

మామడ: మండలంలోని మామడ, దిమ్మదుర్తి గ్రామాల్లోని



మామడ: దిమ్మదుర్తిలో ..

పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. దిమ్మదుర్తిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సంగీత, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రంజిత్, నాయకులు రత్నయ్య, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

సారంగపూర్: మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకుల విదాల్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి నక్క రాజన్న, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో వైద్య పరీక్షలు

నర్సాపూర్(జి): స్థానిక 3,4 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వర్‌రావు చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కొంత మంది విద్యార్థులకు రక్తం తక్కువగా ఉందన్నారు. ఇందులో ఫార్మస్ సిస్ట్ జైపాల్, ఏఎన్‌ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్లు గంగవ్వ, అరుణ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నర్సాపూర్(జి): మండలంలోని ఆర్లి గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను నర్సాపూర్(జి) ఎస్సై రాంనర్సింహారెడ్డి పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఇందులో మన్సూర్, గంగాధర్ ఉన్నారు.

వరిపంట పరిశీలన

నర్సాపూర్(జి): నందన్ గ్రామంలో వరి పంట నారును ఏఈవో అక్షయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో వరి పంట ఎదుగుదలలలో జింకిలోప లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని, దీని నివారణకు జిరకుస ల్ఫేట్ కలిపి స్ప్రే చేసుకోవాలన్నారు. చలితీవ్రత ఎక్కువగా ఉన్నాదని, నారుమడిపై పాలిథీవ్ కవర్‌ను సాయంత్రం వేళ కప్పి ఉదయాన్నే తీయాలన్నారు.

‘ఉపాధి’ పనుల లక్ష్యం పూర్తి చేయాలి

లక్ష్మణచాంద: వందశాతం బహిరంగ మల విసర్జన రహిత పథకంలో భాగంగా ప్రభుత్వం నిర్ధేశించి లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఈజీఎస్ ఏపీడి నర్సయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఈజీఎస్ కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశంను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల ,ఏపీవో దివ్యా,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతి కార్యధర్శులు,ఈజీఎస్ టీసీలు ఉన్నారు.

ఎస్వీజీ డిగ్రీ కళాశాలలో కబడ్డీ పోటీలు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని స్థానిక ఎస్వీజి డిగ్రీ కలాశాలలో బుధవారం స్నేహపూర్వక కబడ్డీ పోటీలు జరిగాయి. ఇందులో ఎస్వీజి డిగ్రీ కళాశాలకు చెందిన డిగ్రీ తృతీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు పార్‌పెల్లి గ్రామానికి చెందిన వివిధ డిగ్రీ కలాశాలల విద్యార్థులు పోటీపడగా హోరాహోరిగా సాగిన పోటీలో చివరికి ఎస్వీజి డిగ్రీ కళాశాల విద్యార్థులనే విజయం వరించింది.ఇందులో గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

కేజీబీవీని పరిశీలించిన స్టేట్ పరిశీలకులు

దిలావర్‌పూర్: మండల కేంద్రమైన దిలావర్ పూర్‌లని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను బుధవారం రాష్ట్ర పరిశీలకులు పరమేశ్వర్,పవన్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థినుల ప్రగతిని పరిశీలిస్తూ అభ్యసనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలని వారు సూచించారు. విద్యార్థుల తీరుపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో పాఠశాల ప్రత్యేకాధికారిణి అపర్ణ, ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా సావిత్రిబాయిపులే జన్మదిన వేడుకలు నిర్వహించారు.

‘భగీరథ’ పనులు ప్రారంభం

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాలకు స్వఛ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న మిషన్ భగీరథ అంతర్గత పైపులైన్ పనులకు బుధవారం జెడ్పీటీసి సభ్యురాలు అడ్వాల పద్మ, సర్పంచ్ బిట్లింగ్ నారాయణలు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు అంతర్గత పైపులైన్ కోసం 4.409కోట్ల రూపాయలతో చేపట్టే పైపులైన్ పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. అతి త్వరలోనే పనులు పూర్తి గ్రామాలకు ఈ పథకం ద్వారా మంచినీరు సరఫరా చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో ఎంపిడీవో శకుంతల, ఎంపీటీసీ సభ్యుడు మొగ్గం ప్రభాకర్, ఏఈ దివ్య, నాయకులు అడ్వాల రమేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

దీపం సిలిండర్లు పంపిణీ

సారంగపూర్: మండలకేంద్రంలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుధవారం ఏఎంసీ అధ్యక్షుడు రాజ్‌మహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రాయితీపై దీపం పథకం ద్వారా మంజూరీ చేసిన గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి సిలిండరు ఉండాలన్న సదుద్ధేశంతో ప్రభుత్వం రాయితీపై దీపం సిలిండర్లు అందించిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో అడెల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ దేవీశంకర్, నాయకులు మారుతీ, తహసీల్దార్ శ్యామ్ సుందర్, ఎంపీడీవో గంగాధర్ ఉన్నారు.

ధనుర్మాసోత్సవాల్లో గుజరాతీల సందడి



పూజలు చేస్తున్న భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో బుధవారం గుజరాతీలు ప్రత్యేక పూజలు చేసి సందడి చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 4గంటలకే ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆలయ చైర్మన్ ఆమెడ కిషన్, ఈవో నారాయణ, పూజారులు పాల్గొన్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్జీటీ - తెలుగు
ప్రత్యేకం

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష-వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన-పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం-సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య-శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు-బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్-2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్-2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్-2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్-2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి - రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్దాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్-2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్-2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్-2012)*
1) బౌ-వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్-2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2	2) 1	3) 4	4) 2	5) 3
6) 1	7) 2	8) 2	9) 3	

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేధస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సపైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సపైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం - మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం - యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం - లిబ్నిజ్
4) పూపూ వాదం - కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటింది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష - స్థానిక భాష
3) ప్రథమ భాష - అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3	2) 2	3) 3	4) 4	5) 2
6) 3	7) 3	8) 2	9) 3	10) 4
11) 1	12) 2	13) 1	14) 2	15) 3
16) 4	17) 3	18) 2	19) 4	20) 4
21) 4				

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా ‘అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల’ తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేయాలి



ఖానాపూర్: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖానాపూర్: టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ అమలుపై ఇచ్చిన హామీని అమలు చేయకుండా నాలుగేళ్లుగా కాలయాపన చేస్తోందని, వెంటనే పాలసీని అమలు చేయాలని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దొనికేని కృష్ణ ఆరోపించారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు సీఎం కేసీఆర్‌కు తెలిసేలా గురువారం నిర్మల్‌లోని వైఎస్సార్ మున్సిపల్ ఫంక్షన్ హాల్‌లో చేపట్టనున్న ఎన్ఆర్ఐ పాలసీ సాధన దీక్షకు పార్టీలకు అతీతంగా అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బుధవారం దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు 600 మంది గల్ఫ్ కార్మికులు మరణించినా.. వారి కుటుంబాలకు ప్రభుత్వం నేటికీ ఎలాంటి హరోసా కల్పించలేదన్నారు. ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేస్తే గల్ఫ్ కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతకముందు ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో రైతు సమన్వయ సమతి మండల కన్వీనర్ పుప్పాల గజేందర్, ఆత్మ చైర్మన్ దాడిశెట్టి రాజిరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా అధికార పత్రినిధి ఆకుల శ్రీనివాస్. టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంకం రాజేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజగంగన్న, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి దొనికేని దయానంద్, ఉపసర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగ్గిల్ల రాజేందర్, మున్నూరుకాపు యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బాశెట్టి శివ తదితరులున్నారు.

గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ

గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి

నిర్మల్‌ఖిల్లా: గల్ఫ్ బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎన్ఆర్ఐ అవగాహన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ వసతి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీని ప్రవేశపెడతామని ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేయడం లేదన్నారు. విదేశాల్లో మృతి చెందిన వారికి రూ.6లక్షల నుంచి రూ.10లక్షల వరకు పరిహారం ఇవ్వాలన్నారు. నకిలీ ఏజెంట్లను అరికట్టి, మోసాలపై నిఘా పెట్టాలన్నారు. తెలంగాణ నుంచి విదేశాలాకు వెళ్లే వారి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే దుబాయ్‌లో సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించే అన్ని పథకాలను ఉపాధి కోసం విదేశాల్లోకి వెళ్లిన వారికి అందజేయాలన్నారు. విదేశాల్లో చనిపోయిన వారి మృతదేహాలను తేవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్‌లో ఎన్ఆర్ఐ భవనం ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేయాలని గురువారం జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. గల్ఫ్ బాధితులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఇందులో సభ్యులు అబ్దుల్‌మజీద్, దయానంద్, నిమ్మల రమేశ్, చిన్నయ్య, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

భైంసాలో దళిత సంఘాల ఆందోళన



రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

భైంసా(ముథోల్): దేశంలో రోజురోజుకు దళితులపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తూ.. దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భైంసాలో ఆందోళన చేపట్టారు. స్థానిక బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో రాజుకు వినతిపత్రం అందించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని పుణే జిల్లా భీమకోరేగాం గ్రామంలో ఇటీవల దేశంలో నలుమూలల నుంచి వచ్చిన దళితులపై కొందరు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. దాడులకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

‘పాఠశాలల విలీనంపై ఆలోచించాలి’

తానూరు(ముథోల్): విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనంపై ఆలోచించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బి రమణారావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో తగిన వసతలు కల్పించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు. ఎంఈవో సుభాశ్, పీఆర్టీయూ మండల అధక్ష్యుడు లక్ష్మకాంత్ సిండె, కార్యదర్శి రమణారావ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసం పెంచుకోవాలి

నర్సాపూర్(జి)(నిర్మల్): విద్యార్థులు మానసిక వికాసం పెంచుకోవాలని రాష్ట్ర మానిటరంగ్ బృందం సభ్యుడు పవన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ విద్యార్థి వివేకానందుని అడుగు జాడల్లో నడవాలన్నారు. ఓటమిని అధిగమించాలన్నారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం, స్కూల్ బ్యాగ్‌ల బరువును అమలు పరిచే విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. నోడల్ అధికారి పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అయ్యప్ప పడిపూజ



అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు



పూజలో పాల్గొన్న భక్తులు

ఖానాపూర్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఎమ్మెల్యే రేఖానాయక్, టీజీవో జిల్లా అధ్యక్షుడు శ్యాంనాయక్‌ల ఆధ్వర్యంలో పడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వాములు చిన్నయ్య, పాపారావు, అర్చకులు సందీప్‌శర్మ, రేవంత్, మున్నా పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వాములకు ప్రత్యేక పూజలతో పాటు మెట్లపూజ, అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అయ్యప్ప మహాభిక్ష ఏర్పాటు చేశారు. కాలుస్వామి, అనికగోపాల్‌ల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఎంపీపీ ఆకుల శోభారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు తాళ్లపల్లి సునీత, ఏఎంసీ చైర్మన్ నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

‘నిరుపేదలకు అండగా బీజేపీ ప్రభుత్వం’

భైంసా(ముథోల్): నిరుపేదలకు అండగా బీజేపీ ప్రభుత్వం ఉందని పార్టీ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. బుధవావారం మండలంలోని పలు గ్రామాలను ఆమె సందర్శించి సమస్యలు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. ముథోల్‌లోని పోస్టాఫీస్ వద్ద పింఛన్‌దారుల సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్ తీసుకునేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు తాగునీరు, నీడ వసతి కల్పించాలని అధికారులకు సూచించారు. ముథోల్, సరస్వతీనగర్, సింగాన్‌గావ్ గ్రామాలకు చెందినవారికి వారి గ్రామాల్లో పింఛన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల సతీశ్‌గౌడ్, మండల కన్వీనర్ ధర్మపురి శ్రీనివాస్, నాయకులు సప్పటోల్ల పోతన్న, గంగాధర్ తదితరులున్నారు.

బాసర ఆలయ పాలక మండలి సమావేశానికి మీడియాకు అనుమతి నిరాకరణ

భైంసా(బాసర): బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ పాలకవర్గ మొదటి సమావేశాన్ని ఆలయ ఆవరణలోని బుధవారం డార్మెంటరీ హాల్‌లో నిర్వహించారు. మీడియా ప్రతినిధులను లోనికి నిరాకరించారు. ఆలయ పాలకవర్గ సభ్యులు సమావేశంలో తీర్మానించిన అంశాలపై సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్న వసంత పంచమికి రానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. స్వచ్ఛబాసర దిశగా అడుగులు వేయాలని, ఆలయాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తీర్మానించారు. ఆలయ చైర్మన్ శరత్‌పాఠక్‌తోపాటు 14 మంది సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా చేతిపంపు



తానూరు పాఠశాలలో నిరుపయోగంగా చేతిపంపు

తానూరు: మండల కేంద్రంలోని ఉర్దుమీడియం పాఠశాలలో ఉన్న చేతిపంపు మరమ్మతుకు నోచ్చుకోక నిరుపయోగంగా మారింది. దీంతో మధ్యాహ్న భోజనం నిర్వహకులు విద్యార్థులు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం నీరు తాగేందుకు సమీపంలోని తెలుగు మీడియం పాఠశాల నీటిట్యాంకుకు వెళ్తున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 9705346700

ఆరుతడిపై ఆసక్తి

• బిందు సేద్యంపై రైతుల మక్కువ • పెరిగిన కూరగాయల సాగు • మంచి దిగుబడిపై ఆశలు



రాయపూర్‌కాండ్లీలో బిందుసేద్యం ద్వారా సాగు చేసిన టమాటా పంట

లోకేశ్వరం: మండలంలో వర్షాభావంతో బోరు బావుల్లో నీరు రోజురోజుకు అడుగంటి పోవడంతో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. మండలంలో ప్రతి రబీలోను రైతులు 850 హెక్టార్లలో పంటలను సాగు చేసేవారు. గత యేడాది నుంచి ఇప్పటి వరకు సరైనా వర్షాలు కురియక పోవడంతో సాంప్రదాయ పంటలు కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టిని సారించారు.

తక్కువ నీటితో..

బిందు సేద్యం ద్వారా కాయగూరల పంటలను సాగు చేసి ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. మండలంలో టమాట, మిరప, నూవ్వు, ఆవలు, కాకర, బీర, బెంగ, క్యాబేజీ తదితర కూరగాల పంటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ పంటలను సూక్ష్మబిందు సేద్యం ద్వారా సాగు చెయ్యడంతో నీటితోనే ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేసేందుకు వీలవుతోందని రైతులు చెబుతున్నారు.ఈ పంటలను సాగు చేసేందుకు ఎకరానికి రూ.10వేల నుంచి రూ.15 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు.సమయానికి మార్కెట్‌లో ధరలు బాగా ఉంటే దాదాపు రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు పంట దిగుబడి సాధించావచ్చునని రైతులు చెబుతున్నారు. మండలానికి దగ్గరలో మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సాగు వివరాలు

పంట	సాగువిస్తీర్ణం (హెక్టార్లలో)
టమాట	153
మిరప	76
తర్బూజ	80
ఆవాలు	100
మొక్కజొన్న	180
నువ్వులు	125

శ్రమ తక్కువ



బిందు సేద్యం ద్వారా శ్రమ తక్కువే. ఎరువులు నేరుగా డ్రిప్ ఫిల్టర్ బ్యాక్సులో వేస్తే ప్రతీ మొక్కకు చేరుతుంది.తక్కువ నీటితో ఎక్కువగా సాగుచేయవచ్చు. కలుపుబెడద ఉండదు. తక్కువ నీటితో సులభంగా కూరగాయలు పండిస్తున్నాం.

- గంగన్న, రాయపూర్‌కాండ్లీ, రైతు

దిగుబడి బాగుంది



బిందు సేద్యం ద్వారా, టమాట, బెండ, మిరప, బీర పంటలను సాగు చేస్తున్నాను. మంచి దిగుబడులు వస్తున్నాయి. దీని వల్ల చాలా వరకు నీటిని ఆదా చేయవచ్చు. మా పంటలను చూసి ఇతర రైతులు కూడా కూరగాల పంటలను సాగు చేస్తున్నారు.

- ఈరన్న, ధర్మోరా, రైతు

రాయితీపై సరఫరా చేశాం

ఆసక్తి గల రైతులకు కూరగాల సాగు చేసేందుకు కూరగాయల విత్తనాలను రాయితీపై సరఫరా చేస్తాం.కూగాయల సాగు పై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తాం.బిందు సేద్యంపై రైతులు పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధిస్తారు.

- ఫాతిమ, హార్టికల్చర్ అధికారి, భైంసా

న్యూస్ బాక్స్

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

భైంసా: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని రాష్ట్ర స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలకుడు రోహిత్‌చంద్రారెడ్డి అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని పలుకాలనీల్లో లబ్దిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైంసా పట్టణాన్ని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. 12వేలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది నరేందర్, దత్తాత్రిలు ఉన్నారు.

పనులు పకడ్బందీగా నిర్వహించాలి

భైంసా(ముథోల్): మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం లోబాగంగా చేపట్టే పనులను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన ముథోల్‌లోని ఉపాధిహమి కార్యాలయంలో అధికారులు, సిబ్బందింతో సమీ క్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు జరిగేచోట ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా కూలీలకు సక్రమంగా కూలీలను చెల్లించాలన్నారు. జాబ్ కార్డులు లేని కూలీలకుజాబ్ కార్డులను అందజేయాలని ఏపీవో సదానందచారికి సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నవారికి బిల్లులు సత్వరమే అందజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్‌మహ్మద్,టెక్నికల్ అసిస్టెంట్లు ఈదాస్, ఈసీ హరినాథ్‌తోపాటు తదితరులున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పాఠశాలను సందర్శించిన కమిటీ



వివరాలు తెలుసుకుంటున్నకమిటీ సభ్యులు

భైంసా(ముథోల్): మండలకేంద్రమైన ముథోల్‌లోని ఆశ్రమ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ నిర్మల్ జిల్లా డీటీడీవో కార్యాలయం నుండి ఎనిమిది మంది కమిటీ సభ్యులు పాఠశాలలో విద్యపై బోధించే విషయాల వారీగా పరిశీలన జరిపారు. సీసీ విధానం, మూల్యాంకనం, విద్యార్థులకు బోధించే అంశాల ను ప్రధానోపాధ్యాయుడు భోజరాంను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో కమీటిసభ్యులు గఫర్, గజ్జరాం, నర్సారెడ్డి, గుండయ్య, గంగభవాని, శైలేశ్, వసంత్ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పాఠశాల ప్రణాళికపై అవగాహన

తానూరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం మండలంలోని ఆయా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు. అభివృద్ధికి కమీటి సభ్యులకు పాఠశాల ప్రణాళికల తయారిపై ఎంఈవో సుభాష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఆయా పాఠశాలలో ఉన్న సమస్యలపై ప్రణాళికలను తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రమణారావ్, మండల అధ్యక్షులు లక్ష్మికాంత్ సిండె, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావ్ ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

బంద్ పాటించిన దళిత సంఘాల నాయకులు



తహసీల్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న నాయకులు

తానూరు: మహారాష్ట్ర పూణేలోని భీమాకోరెగాం గ్రామంలో ద్విశతాబ్ధి ఉత్సవాలకు వెళ్లిన దళితులపై దాడికి పాలప్డారని ఆరోపిస్తూ.. అక్కడి ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డ దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేశ్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అక్కడ జరిగిన దాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమాకోరేగాం దాడిలో ఒక దళితుడు మృతి చెందగా ఎంతో మంది దళితులు గాయాలపాలయ్యారన్నారు. 150 వరకు వాహనాలు ధ్వంసమయ్యాయన్నారు. దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నాచేసి దుకాణ సాముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ముయించారు. అంబేద్కర్ చౌక్‌నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్ఐ నాగనాథ్‌కు వనతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ నాయకులు అంబాదస్ పవార్,సాయినాథ్ బద్రె,భీమ్ ,పండిత్,బజంగ్ దళిత సంఘల నాయకులు తదితరులు ఉన్నారు.



మన ముథోల్
సాక్షి నిర్మల్
గురువారం | జనవరి | 4 | 2018



హలో
తిరుమల (నిర్మల్) 11.30, 2.30,6.30, 9.30

ఒక్క క్షణం
వెంకటేశ్వర,(నిర్మల్)11.30, 2.30, 6.30, 9.30

ఎంసీఏ
నారాయణ (నిర్మల్) 11.30, 2.30, 6.30, 9.30

మెంటల్ మదిలో
శ్రీకమల (భైంసా), 11.30, 2.30, 6.30, 9.30

ఘనంగా సావిత్రీబాయి జయంతి



కుభీర్: నివాళులర్పిస్తున్న నాయకులు



లోకేశ్వరం: రాజూరా పాఠశాలలో..



భైంసారూరల్: తిమ్మాపూర్ పాఠశాలలో ..

భైంసారూరల్: మండలంలోని ఎగ్గాం, తిమ్మాపూర్ గ్రామాల్లో బుధవారం సాయిత్రిబాయిపులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు ఎగ్గాం గ్రామంలో, తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల ఇంగ్లీషు మీడియంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎగ్గాం గ్రామ సర్పంచ్ నవీనసంజీవ్‌రెడ్డి , రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకెటపోశెట్టి, తెలంగాణ విద్యావంతులవేదిక జిల్లా కార్యదర్శి చాకెటి లస్మన్న, టీఆర్ఎస్ భైంసా మండల అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రాజు, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: మండలంలోని రాజూరా ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే 187 జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్‌రావు, ఉపాధ్యాయుడు రాజేశ్వర్, లావణ్య, అంబేద్కర్‌సంఘం నాయకులు ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల: స్ఫూర్తి వనిత సావిత్రిబాయి పూలే అని కుంటాల జెడ్పీటీసీ రాథోడ్ విమల పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడులకు మండలంలోని కల్లూర్ కస్తూరిబా పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని గామాపూర్, పెంచ్‌కల్‌పాడ్, కుంటాలలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. హెచ్ఎంలు సవితారాణి, తాటి గంగాదాస్, ఎల్లన్న, ఫెరోస్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్, మహిళాకార్యదర్శి చాట్ల గాయత్రి, యువకులు సవిన్, ముత్యం, శ్రీనివాస్‌రావ్, దోనిగామ సంతోష్ పాల్గొన్నారు.

ముథోల్‌లో..

భైంసా(ముథోల్): మండలకేంద్రమైన ముథోల్‌లోని అక్షర, రబీంద్ర పాఠశాలలో సావిత్రబాయి జయంతిని వేడుకలను ఘనంగా బుధవారం జరుపుకున్నారు. అంతకుముందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అక్షర పాఠశాల డైరెక్టర్ జరికోట్ సుభాశ్ అక్షర,రబీంద్ర, పాఠశాల సిబ్బంది సాయినాథ్, రమేశ్ తదితరులున్నారు.

కుభీర్‌లో..

కుభీర్: మండల కేంద్రమైన కుభీర్‌లోని తపస్వీ డిగ్రీ కళాశాలలో బుధవారం సావిత్రాబాయి పులే 187వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి దత్తాత్రి, అధ్యాపకులు సందీప్, రాజేందర్, రాకేశ్, లక్ష్మణ్, సుబాష్, విక్రమ్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

• సీడీపీవో శ్రీమతి

భైంసా(ముథోల్): అంగన్‌వాడీలను పకడ్బందీగా నిర్వహించాలని ముథోల్ ప్రాజెక్టు సీడీపీవో శ్రీమతి అన్నారు. బుధవారం ముథోల్‌లోని కోలి గల్లి, మజీద్‌చౌక్‌లో గల ఆంగన్వాడీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు అక్కడే మధ్యాహ్న భోజనాన్ని అందజేయాలన్నారు. పౌష్టికాహారం అందజేయడంలో అలసత్వం వహించొద్దని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అధికారుల సలహాల మేరకే సాగు చేయాలి

కుంటాల: అధికారుల సలహాల, సూచనల మేరకే రైతులు రబీలో పంటలు సాగుచేయాలని అప్పుడే మంచి దిగుబడి వస్తుందిని లింబా.కె.సర్పంచ్ సవ్వి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింబా.కె.లో రైతులకు వ్యవసాయ విద్యావైద్యంపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఇందులో ఏఈవో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్‌లతో సమావేశం ఏర్పాటుచేశారు. అధికారులు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఎళ్లవేళల అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అధికారులు

నష్టపరిహారం అందించేందుకు చర్యలు..

ప్రాణహిత చెవెళ్ల ప్రాజెక్టు కింద భైంసా డివిజన్‌లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. భూములో కోల్పోయిన రైతులకు మిషన్‌భగీరథ కింద కుంటాల మండలంలో భూములు కోల్పోయిన ప్రజలకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దళితబస్తీ కింద 315 ఎకరాల భూమిని 105 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. భైంసా మండలంలో 32 మంది లబ్ధిదారులకు 96 ఎకరాలు, తానూరులో 11 మందికి 33 ఎకరాలు, కుభీర్‌లో 22 మందికి 66 ఎకరాలు, లోకేశ్వరం 12 మందికి 36 ఎకరాలు, కుంటాల 11 మందికి 33 ఎకరాలు, ముథోల్ 19 మందికి 57 ఎకరాల భూమిని పంపిణీచేయడం చేశామన్నారు. భూప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా అటవీ భూములు 22740 ఎకరాలను గుర్తించినట్లు వివరించారు. సమావేశంలో ఆర్‌డీవో రాజు, తహసీల్దార్‌లు సుభాష్‌చంద్ర, లోకేశ్వర్, వెంకటరమణ, రాములు, సంతోశ్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పింఛన్ల కోసం వృద్ధుల అగచాట్లు

• పనిచేయని ఇంటర్‌నెట్ • బ్యాంకులో డబ్బులు లేక ఇబ్బంది

కుభీర్: మండలంలోని వివిధ గ్రామాల్లో గత 2 రోజులుగా పింఛన్ డబ్బుల కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పడిగాపులు కాస్తున్నారు. ఇంటర్‌నెట్ పని చేయక కుభీర్‌లో కేవలం మంగళవారం కేవలం 2 మిషన్‌ల ద్వారా కేవలం 130 మందికి మాత్రమే ఫించన్ ఇవ్వగా బుధవారం మధ్యాహ్నం వరకు కేవలం 15 మందికే ఇచ్చారు.



పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు

వంద మందికే..

కుభీర్‌లో 900 పింఛన్ ఉన్నాయి. గత నెలలోనూ కేవలం 3 రోజులే పంపిణీ చేయగా ఆ మూడు రోజుల్లోనూ కుభీర్ వాసులకు కేవలం 100 మందికి మాత్రమే పింఛన్‌ల పంపిణీ జరగగా 800 అలాగే ఉండిపోయారు. డిసెంబర్ మాసం ఫించన్‌లు డిసెంబర్ 25వ తేదికే డబ్బులు వచ్చినప్పటికీ భైంసా బ్యాంకుల్లో సరిపోవు డబ్బులు లేక పోస్టల్ అధికారులు 5 రోజులు బ్యాంకు చుట్టు చక్కర్లు కొట్టారు. జనవరి 1న ఆదిలాబాద్ బ్యాంకు నుంచి డబ్బులు తీసుకువచ్చి మండలంలోని అన్ని గ్రామాల్లో 2వ తేది నుండి ఫించన్‌ల పంపిణీ ప్రారంభించారు. 5వ తేది వరకే పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నట్లు పోస్టల్ అదికారులు తెలిపారు. మండలంలో 9000 పైచిలుకు ఫించన్‌లు ఉన్నాయి. మిగిలింది మరో 2 రోజులు మాత్రమే. ఇలాగైతే 25 శాతం మందికి సైతం ఫించన్‌లు అందే అవకాశాలు లేవు. వృద్ధులు ఉదయమే పోస్ట్ ఆఫీస్‌కు చేరుకుని బుక్కులు క్రమ పద్దతిలో పెట్టి దినమంతా ఫించన్ డబ్బుల కోసం వేచి చూస్తు విసుగు చెంది ప్రభుత్వం యంత్రాగం పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శిస్తున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కుంటాల: నూతన సంవత్సర పీఆర్‌టీయు క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో పీఆర్‌టీయు సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేష్‌గౌడ్,ఉపాధ్యక్షుడు ఎన్.లస్మన్న, కార్యదర్శి సిద్దిరాం, ఎంఈవో నాగులపెల్లి మోహన్‌రావ్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సక్రపు గజేంధర్,నరేష్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్

బీజేపీ నాయకుడికి సన్మానం

కుభీర్: మండల కేంద్రమైన కుభీర్‌కు చెందిన బీజేపీ నాయకుడు బోడిగం గంగాశేఖర్‌కు ఇటీవల పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించింది. ఆయనను మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షుడు డా. పోశెట్టి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంట గణేష్, మైనార్టీ నాయకుడు ఉస్మాన్ పాల్గోన్నారు.

జై జంగో.. జై లింగో

- జనసంద్రమైన 'కప్లె' పుణ్యక్షేత్రం
- దీక్షాదారుల ప్రత్యేక పూజలు
- వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు


పుణ్యస్నానాలు చేసి గుహనుంచి బయటికి వస్తున్న భక్తులు


బారులు తీరిన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ భక్తులు


గుహలోకి వెళ్తున్న భక్తులు

కెరమెరి(ఆసిఫాబాద్): కెరమెరి మండలం తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దున ఉన్న శంకర్‌లొద్ది సమీపంలో గల కప్లె పుణ్యక్షేత్రం జనసంద్రమైంది. తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ భక్తులు వేలాదిగా తరలివచ్చి కప్లె గుహను సందర్శించారు. ఈ పుణ్యక్షేత్రానికి 3500 ఏళ్ల నాటి చరిత్ర ఉందని కటోడా సిడాం భీము చెప్పారు. సాధారణ భక్తులతో పాటు 'జై జంగో.. జై లింగో' భక్తులు కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఇక్కడ జంగుబాయి, భీమదేవర, పోచమ్మ తల్లి బస చేసి ఉందని భక్తుల నమ్మకం.

పాదాలపై నడుస్తూ..

భక్తులు గుహలోని దేవాతా మూర్తులను దర్శించుకునేందుకు సుమారు కిలో మీటరు దూరం గుహలో కూర్చుని పాదాలపై వెళ్లి పవిత్రమైన నదిలో పుణ్యస్నానాలు చేశారు. గుహ మధ్యలో 'దొంగల గుర్తు పట్టే దర్వాజ' కూడా ఉంది.

శివలింగాన్ని దర్శించుకున్న భక్తులు..

నెల రోజులుగా నియమ నిష్టలతో చేపట్టే జై జంగో.. జై లింగో స్వాములతోపాటు భక్తులు శంకర్‌లొద్ది సమీపంలోని శివలింగాన్ని దర్శించుకున్నారు. జై జంగో.. జై లింగో నామస్మరణతో శంకర్‌లొద్ది దద్దరిల్లింది.


శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు


గుహ లోపల నీటి గుండంలో స్నానాలు చేస్తున్న భక్తులు


దుర్గాదేవి ప్రతిమను బయటికి తీసుకవస్తున్న భక్తులు


శివలింగం దర్శనానికి బారులు తీరిన భక్తులు

'గంగ' తీరం.. జన సాగరం


రామానంద్, మాధవరావు చిత్రపటాలు

జైనథ్(ఆదిలాబాద్): జైనథ్ మండలంలోని డొల్లార గ్రామ సమీపంలో పెన్‌గంగ నది తీరాన బుధవారం నిర్వహించిన గంగ జాతరకు భక్తజనులు పోటెత్తారు. భక్తులు నదిలో పుణ్య స్నానాలు ఆచరించి పిండి వంటలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం నది ఒడ్డున గల రామానంద్, మాధవురాజ్ మహారాజ్‌ల ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. నదీతీరంలో రథ ప్రతిష్ఠ నిర్వహించారు. మహారాజ్‌ల పాదుకలను మహారాష్ట్రలోని బోరి సంస్థాన్ నుంచి పాదయాత్రగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం భక్తుల దర్శనార్థం రథయాత్ర ఏర్పాటు చేశారు. గంగ మాతకు హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. గత 129 ఏళ్ల నుంచి ఈ జాతర ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.

ఆకట్టుకున్న జాతర..

నదీ తీరాన నిర్వహించిన జాతర ఆకట్టుకుంది. రంగులరాట్నం, మౌత్‌క కూవ, డిస్నీ డ్యాన్స్‌లతో పాటు దుకాణ సముదాయాలు ఆకట్టుకున్నాయి.


కాల దహీహండి నిర్వహిస్తున్న భక్తులు


భజనలు చేస్తున్న భక్తులు


జనసంద్రమైన గంగా నది తీరం


గంగమ్మకు మొక్కుతున్న యువతి

- అంధత్వాన్ని జయిస్తున్న విద్యార్థులు
- కళ్లు లేకున్నా చదువులో రాణింపు
- నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి, 6న వర్ధంతి

చుట్టూ చీకట్లు.. వెలుగులు చూడని జీవితాలు.. ప్రపంచం ఎలా ఉంటుందో తెలియదు.. అద్దంలో తన రూపమెలా ఉంటుందో చూడలేదు.. భవిష్యత్ అంతా నలుపే.. అనుకున్న వారి జీవితాల్లో వెన్నెల కాసింది. చూపులేని వాళ్లకు దారిచూపింది.. జీవితానికి సరిపడా అక్షర వెలుగుల్ని నింపింది. ఆ వెన్నెలే లూయి బ్రెయిలీ.. అంధుల కోసం ఒక లిపిని రచించి ఆరాధ్య దైవంగా నిలిచాడు. నేడు ఆయన జయంతి సందర్భంగా మంచిర్యాలలోని అంధుల పాఠశాలను 'సాక్షి' సందర్శించింది. విద్యార్థులతో ముచ్చటించింది..



బ్రెయిలీలిపితో అక్షరాలు రాస్తున్న అంధ విద్యార్థులు

అంధులకు 'బ్రెయిలీ' వెలుగు

ఉమ్మడి జిల్లాలో ఏకైక అంధుల పాఠశాల

ఉమ్మడి జిల్లాలో అంధులు 500లకు పైగానే ఉన్నారు. వీరికి ప్రభుత్వం తరుపున ప్రత్యేక పాఠశాలలు లేవు. మంచిర్యాల పట్టణంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'సాయి అంధుల పాఠశాల'ను ఏర్పాటు చేసి గత ఎనిమిదేళ్లుగా పలువురు అంధ విద్యార్థులకు ఉచితంగా విద్యను, వసతిని అందిస్తున్నారు. దాతల సహాయంతో నిర్వహిస్తున్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 20 మంది అంధ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు, భోజన వసతిని కల్పిస్తున్నారు. మరికొందరు హైదరాబాద్‌లోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో చదువుతున్నారు. మంచిర్యాల అంధుల పాఠశాలలో వీరికి విద్యతో పాటు, సంగీతం, నృత్యం, వాయిద్యం, యోగా, మెడిటేషన్, కరాటే, అబాకస్, ఆటలు, కంప్యూటర్‌లో శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వమే ఒక అంధుల పాఠశాలను నెలకొల్పి, వారికి విద్యను అందించేలా అన్ని ఏర్పాట్లు చేస్తే జిల్లాలోని అంధులకు మరింత లబ్ధి చేకూరే అవకాశం ఉంది. బ్రెయిలీ లిపి ద్వారా చదివేందుకు వీలుండగా, కంప్యూటర్ కీబోర్డులు సైతం అందుబాటులోకి రావడంతో వీరికి సాంకేతిక విద్య కూడా దగ్గరైంది.


జనవరి 4న జన్మించిన లూయిస్ బ్రెయిలీ


లూయి బ్రెయిలీ

మంచిర్యాలటౌన్: 1809 జనవరి 4న లూయిస్ బ్రెయిలీ ప్యారీస్‌కు సమీపంలోని క్రూవే గ్రామంలో మోనిక్ బ్రెయిలీ, సైమన్‌రెనె బ్రెయిలీ దంపతులకు జన్మించారు. గుర్రాలశాలలో పని చేస్తున్న తండ్రితో పాటు వెళ్లిన బ్రెయిలీకి ఓ ప్రమాదంలో కళ్లు పోవడంతో తన నాలుగో ఏటనే బ్రెయిలీ పూర్తిగా గుడ్డివాడయ్యాడు. పాఠశాలకు వెళ్లి కేవలం వినడం ద్వారా పాఠాలు నేర్చుకున్నాడు. అక్షరాలు చదవలేని లూయిని చూసిన అతడి తండ్రి చెక్కపై అక్షరాలు చెక్కి ఇచ్చాడు. తర్వాత అంధుల పాఠశాలకు వెళ్లిన లూయిస్ లెన్‌టెప్ పద్ధతిలో రాగిరేకులపై రాసిన అక్షరాలను చదువుకోవాలంటే ఇబ్బందిగా ఉండేది. అయినా వాటిని అర్థం చేసుకుని చదువుకున్న లూయిస్, పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చేవాడు. తన 17వ ఏటనే అదే పాఠశాలలో లూయిస్ ఉపాధ్యాయుడిగా మారారు. అంధులకు చదువు చెప్పాలంటే వారికి లిపి కావాలి. స్పర్శ తప్ప మరో మార్గంలో వారు స్వయంగా చదువుకోలేరని గుర్తించాడు. అందుకే మామూలు ప్రింటింగ్ పద్ధతి కాకుండా, చేతి స్పర్శ తగిలేలా లిపిని రూపొందించాడు. ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయంలో ఐదేళ్లు కష్టపడి ఆరు చుక్కలతో కూడిన, సులభమైన లిపిని కనుగొన్నాడు. చుక్కల రూపంలో ఉన్న లిపిని తయారు చేసిన లూయిస్, ఆ లిపికి అతడి పేరులోని చివరి పదాన్ని కలిపి 'బ్రెయిలీ లిపి'గా మార్చాడు. ఆ లిపి కొద్ది రోజుల్లోనే ప్రపంచ ప్రాచుర్యం పొందింది. ఇప్పటికే బ్రెయిలీ లిపిలో అనేక గ్రంథాలు, పుస్తకాలు ముద్రించారు. కంప్యూటర్‌ను సైతం ఉపయోగించడంలోనూ అంధులు ముందుంటున్నారు. క్షయవ్యాధితో బ్రెయిలీ 1852 జనవరి 6న మరణించినా, తన లిపితో అంధుల గుండెల్లో కలకాలం జీవిస్తున్నాడు.


సంగీత సాధనలో అంధ విద్యార్థి

చదువుకునే అవకాశం ఇచ్చారు



నేను చెన్నూర్ మండలం నర్సక్కపేట నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్నాను. నాకు కళ్లు లేకున్నా అందరిలాగే చదువుకునే అవకాశం బ్రెయిలీ లిపితో కలిగింది. మేం చక్కగా రాయడం, చదవడం చేస్తున్నాం. ఇదే లిపితో బాగా చదువుకుని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఉంది. మాలాంటి అంధులు ప్రతి ఒక్కరూ చదువుకుని, బ్రెయిలీ ఆశయాలకు అనుగుణంగా అంధులకు ఉపయోగపడేలా ఉండాలి.

– నగరం అంజలి, తొమ్మిదో తరగతి

ఆరు చుక్కలతోనే చదువు



ఆదిలాబాద్ మండలం తుర్కచాంద నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్నాను. బ్రెయిలీ రూపొందించిన లిపిలో ఆరు చుక్కలతో తెలుగు, ఇంగ్లిష్ భాషలను చక్కగా నేర్చుకుంటున్నాం. అందరిలాగే మేం కూడా చదవడం, రాయడం చేస్తున్నాం. గుడ్డివారిగా పుట్టామన్న బాధను మరచిపోయేలా చదువుపై దృష్టి పెడుతున్నాం. బ్రెయిలీలా నేను కూడా బాగా చదువుకుని మంచి పేరు తెచ్చుకుంటాను.

– కొంతం సోనమ్మ, తొమ్మిదో తరగతి

మనో నేత్రమే ఆయుధం



వాంకిడి నుంచి వచ్చి మంచిర్యాలలో చదువుతున్నాను. అంధురాలిగా పుట్టాననే బాధ ఏమీ నాకు లేదు. మా పాఠశాలలో ఆ తేడానే రాకుండా మంచి బోధన అందిస్తున్నారు. తల్లిదండ్రులు దూరంగా ఉన్న బాధనే లేకుండా పోయింది. బాగా చదివి ఉన్నత ఉద్యోగం సాధించాలనే తపన నాలో ఉంది. మాకున్న మనోనేత్రం బ్రెయిలీలిపి, దీని సహకారంతో కష్టపడి బాగా చదువుతాను. మంచి ఉద్యోగం సాధిస్తాను. భవిష్యత్‌లో సమాజానికి సేవ చేయాలనుంది.

– పి. దీపిక, ఏడో తరగతి

ఎన్ని రోజులైనా అంధులకు సేవ చేస్తాం..




అంధులకు సేవ చేసేందుకు మేం ఎప్పుడూ సిద్ధమే. జిల్లాలోని నిరక్షరాస్యులైన అంధులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం చేయూతను అందించకపోయినా, దాతలు అందిస్తున్న సహకారంతో మా పాఠశాల నడుస్తోంది. ప్రభుత్వం, దాతలు సహకరిస్తే ఎంతో మంది జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగించవచ్చు.

– అశోక్‌రావు, సాయి అంధుల పాఠశాల నిర్వాహకుడు




అంధ విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు


బ్రెయిలీ లిపిలో విద్యార్థులు రాసిన జవాబు పత్రం


బ్రెయిలీ లిపిని రాసేందుకు ఉపయోగించే పలక